# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఆదివారం 25 ఫిబ్రవరి 2024


## రాష్ట్ర ద్రోహి బీజేపీ



**వేంపల్లె, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త**

విభజన అనంతరం రాష్ట్రానికి బీజేపీ తీరని అన్యా యం చేసిందని, రాష్ట్ర ద్రోహి బీజేపీ అని వైకాపా, టీడీపీ, జనసేన ఆ పార్టీకి కట్టుబానిసలని ఏపీసీసీ మీడి యా చైర్మన్ డాక్టర్ ఎన్.తులసి రెడ్డి తెలిపారు. రాష్ట్రానికి సంజీవిని లాంటి ప్రత్యేక హోదా, రాయలసీమ, ఉత్తరాంధ్రలకు బుందేల్‌ఖండ్ తరహా ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీకి తిలోదకా లిచ్చింది బీజేపీ ప్రభుత్వ మని తులసిరెడ్డి మండిపడ్డారు. విభజన చట్టంలోని అంశాలను అమలు చేయలేదన్నారు. బీజేపీకి రాష్ట్రంలో ఏమాత్రం బలం లేదని, అలాంటి బీజేపీ ప్రాపకం కోసం ప్రాంతీయ పార్టీలైన వైకాపా, టీడీపీ, జన సేనలు ప్రాకు లాడటం సిగ్గుచేటన్నారు. ఆ మూడు పార్టీలు బీజేపీ చేతిలో కీలుబొమ్మలన్నారు. ఆ మూడు పార్టీలతో రాష్ట్రానికి ఏమి మేలు జరుగుతుందని తులసిరెడ్డి ప్రశ్నించారు. కాంగ్రెస్‌తోనే రాష్ట్ర భవిష్యత్తు ముడిపడి ఉందన్నారు. కాంగ్రెస్, వామపక్షాల పొత్తుతో దుష్టచతుష్టయ పార్టీలైన బీజేపీ, వైకాపా, టీడీపీ, జనసేన చిత్తుకాక తప్పదని తులసిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈనెల 26న అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్య క్షుడు మల్లికార్జున ఖర్గే అనంత పురంలో ఎన్నికల శంఖారావం పూరిస్తారన్నారు. వామపక్ష పార్టీల నేతలు కూడా పాల్గొంటారని, కాంగ్రెస్ శ్రేణులు తండోపతండాలుగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## మండిపల్లిని సన్మానించిన వెంకటనర్సయ్య

**రాజంపేట అర్బన్ ఫిబ్రవరి 24, ప్రభాతవార్త**



తెలుగుదేశం పార్టీ శని వారం ప్రకటించిన మొదటి జాబితాలోనే టికెట్ దక్కిం చుకున్న రాయచోట ఇఅభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిని రాష్ట్ర కల్లుగీత ఆర్థిక సహకార సంస్థ మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నర్సయ్య అభినం దించారు. రాయచోటిలో మండిపల్లి నివాసానికి వెళ్లి గజమాల వేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికల్లో తప్పక విజయం సాధిస్తారని ఆకాంక్షించారు. తెలుగుయువత నేతలు వినోద్‌కుమార్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, బాలక్రిష్ణ పాల్గొన్నారు.

### జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో

# క్రీడారంగానికి పెద్దపీట





**కడప ఫిబ్రవరి 24, ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో క్రీడా రంగానికి పెద్దపీట వేస్తూ, ప్రాధాన్యతనిస్తూ అనేక అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్.బి. అంజాద్ భాష, ఎమ్మెల్సీ ఎం రామచంద్రారెడ్డిలు సంయుక్తంగా పేర్కొన్నారు. శనివారం స్థానిక మున్సిపల్ గ్రౌండ్ నందునూతనంగా ఏర్పాటు చేసిన బాస్కెట్ బాల్ కోర్టు, నూతనంగా తయారు చేసిన షటిల్ బ్యాట్మెంటన్ కోర్టులను అంజాద్‌భాష, ఎమ్మెల్సీ ఎం రామచంద్రా ఒడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్.బి. అంజాద్ భాష మాట్లాడుతూ కడప నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని దుడ సంకల్పంతో రాష్ట్ర ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత కడప నగరాన్ని ఒక సుందర నగరంగా తీర్చిదిద్దాలని, ఒక క్లీన్, గ్రీన్ కడపగా తీర్చిదిద్దాలని ఓవరాల్ అభివృద్ధి కడపకు తీసుకురావాలని ఆలోచన చేసి క్రీడా రంగాన్ని కూడా అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో దశాబ్దాలుగా ఉన్న మున్సిపల్ స్టేడియం శిథిలావస్థ కు వచ్చిం దని, గతంలో అనేక ప్రభుత్వాలు వచ్చాయి కానీ క్రీడా రంగాన్ని అభివృద్ధి చేయా లని ఏ కోశాన కూడా ఎవరు ఆలోచించలేదని అన్నారు. ఆనాడు దివంగత ముఖ్య మంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. ఒక క్రికెట్ స్టేడియంను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఆనాడు క్రీడా రంగానికి దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి క్రీడా రంగానికి ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని అన్నారు. ఆయన అకాల మరణం తర్వా త వచ్చిన పాలకులు గాని ప్రభుత్వాలు కానీ ఎవరు పట్టించుకోలేదని చెప్పా రు. ప్రజల ఆశీస్సులతో ఏర్పాటైన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం లోనే కడపను అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని ఆలోచన తోనే అడుగులు ముందుకు పడుతున్నాయని అన్నారు. అందులో కడప నగరంలో అనేక రోడ్డు విస్త రణ పనులు, ముఖ్య కూడలులు, పార్కుల అభివృద్ధి, స్టేడియంల అభి వృద్ధి ఎన్నో అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. ప్రస్తుతం ఈరోజు ఇండోర్ మరియు అవుట్ డోర్ స్టేడియంలో రూ.13 కోట్లతో అభివృద్ధి చేయడం జరిగిందని చెప్పారు. కడప నగరం నుంచి క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులుగా ప్రాతినిధ్యం వహించి వెళ్లడం జరిగిందని అన్నారు. క్రీడాకారులకు అంతర్జాతీయ స్థాయి కల్పిం చేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అడుగులు ముందుకు వేయడం జరుగుతోందని చెప్పారు. భవిష్యత్తులో జిల్లా నుండి మరింత మంది క్రీడాకారులు జాతీయ అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని అన్నారు. ఎమ్మెల్సీ ఎం.రామ చంద్రా రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో క్రీడా రంగానికి అధిక ప్రాధాన్యతనిస్తూ ఎంతో అభివృద్ధి చేయడం జరిగిందని నగరాభి వృద్ధిలో భాగంగా అనేక రోడ్డు విస్తరణ పనులు, పార్కులు అనేక అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందని ఇది ఒక జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం లోని సాధ్యమని అన్నారు. గత ప్రభుత్వాలు అనేక విధాలుగా ఏ రంగానికి ప్రాధా న్యత ఇవ్వకుండా విస్మరించడం జరిగిందని అన్నారు. తొలుత రూ.38.74 లక్షలతో నూతనంగా ఏర్పాటుచేసిన బాస్కెట్ బాల్ కోర్టును, రూ. 117.47 లట్ నూతనంగా తయారు చేసిన షటిల్ బ్యాట్మెంటన్ కోర్టులను అంజాద్ భాష,రామ చంద్రారెడ్డి శిలాఫలకా లను ఆవిష్కరించి రిబ్బన్ కత్తిరించి ప్రారంభించడం జరిగింది. కార్య క్రమంలో మున్సిపల్ అడిషనల్ కమిషనర్ రాకేష్ చంద్ర, సాప్ డైరెక్టర్ డానియల్ ప్రదీప్, డిఎస్‌డిఓ జగన్నాథరెడ్డి, మున్సిపల్ డిఈ కరిముల్లా, స్థానిక కార్పొరేటర్ సూర్య నారా యణరావు, ఇతర కార్పొరేటర్లు అజ్మ తుల్లా ఖాన్ అరుణ్‌బాబు రెడ్డిప్రసాద్ రామచంద్రయ్య త్యాగరాజు మల్లికార్జున నాగేంద్రప్రసాద్ రాజశేఖర్ రెడ్డి నాయ కులు తోట కృష్ణ జయచంద్రారెడ్డి, రామ్మోహన్ శివ కేశవ సత్య పాల్గొన్నారు.

### టిడిపి మొదటి జాబితాలో

# ఆరుగురికి చోటు



- ఉమ్మడి కడప జిల్లాలో నలుగురు పేర్లు ప్రకటన
- ఎట్టకేలకు మండిపల్లిను వరించిన రాయచోటి
- పీలేరుకు కిశోర్‌కుమార్‌రెడ్డి, తంబళ్లపల్లెకు జయచంద్రారెడ్డి

**కడప ఫిబ్రవరి 24, ప్రభాతవార్త బ్యూరో:**



తెలుగుదేశం పార్టీ శనివారం ప్రకటించిన మొదటి జాబితాలో ఆరు మందికి చోటు దక్కింది ఉమ్మడి కడప జిల్లాలో నలుగురు అభ్యర్థులను ప్రకటించారు. కడప అసెంబ్లీకి రెడ్డప్పగారి మాధవిరెడ్డి, మైదుకూరు పుట్టా సుధాకర్ యాదవ్, పులివెందుల బిటెక్ రవి, రాయచోటికి మండి పల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డి పేర్లను ప్రకటించారు. పీలేరుకు నల్లారి కిశోర్ కుమార్‌రెడ్డి, తంబళ్ళపల్లెకు డి. జయచంద్రారెడ్డిని అభ్యర్థులుగా ప్రకటిం చారు. ఉత్కంఠ రేపిన రాయచోటి టికెట్ ఎట్టకేలకు మండిపల్లి రామ్‌ప్రసాద రెడ్డినే వరించింది. ఇక్కడి నుండి టికెట్ కోసం మాజీ ఎమ్మెల్యే రమేష్ రెడ్డి, గడికోట ద్వారకనాథరెడ్డి తీవ్ర స్థాయిలో ప్రయ త్నించి నప్పటికి ఫలితం దక్కలేదు. వీరిరువురితో శుక్రవారం రాత్రి టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ఫోన్ చేసి మాట్లాడినట్లు తెలిసింది. రామ్ ప్రసాద్‌రెడ్డికి మాటి చ్చామని అందువల్ల టికెట్ మీకు ఇవ్వలేక పోతున్నా నని ఆయన గెలుపునకు కృషి చేస్తే ఎమ్మెల్సీ ఇసా _నని రమేష్‌రెడ్డికి చెప్పగా అందుకు ఆయన ససేమిరా అన్నట్లు సమాచారం. టికెట్ రాకపోవడంతో రమేష్ రెడ్డి తిరుగుబాబు బావుటా ఎగరవేశారు. త్వరలోనే భవిష్యత్ కార్య చరణ ప్రకటిస్తానని విలేకరుల సమావేశంలో స్పష్టం చేశా రు. పీలేరు, మైదుకూరు నియోజకవర్గాల్లో పాత వారికే అవకాశం కల్పించగా కడప, తంబళ్ళపల్లె, పులి వెందులకు కొత్త అభ్యర్థులను బరిలో దింపారు. అభ్యర్థులను ప్రకటించడంతో ఆయా నియోజకవర్గాల్లో టిడిపి నేతలు సంబరాలు చేసుకున్నారు. మిగిలిన సీట్లపై ఆశావహుల్లో ఉత్కంఠ నెలకొంది.

**రాయచోటిలో గెలిచి చంద్రబాబుకు బహుమతి ఇస్తాం**

మండిపల్లి ఈ ఎన్నికల్లో రాయచోటిలో గెలుపు ను చంద్రబాబుకు బహుమతిగా ఇస్తామని మండిపల్లి రామ్‌ప్రసాదరెడ్డి స్పష్టం చేశారు. తనపై పార్టీ పెద్ద లు ఉంచిన నమ్మకాన్ని వమ్ముచేయమని తప్పకుండా ఇక్కడ విజయం సాధిస్తామని రామ్ ప్రసాద్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కొన్నేండ్లుగా వైసిపి నేతలు చేస్తు న్న దౌర్జాన్యాలను, ఆగడాలను ధీటుగా ఎదు ర్కొం టామని తెలిపారు. టికెట్ రాని నేతలు కొంత అసంతృప్తితో ఉన్నమాట వాస్తవమేనని ఒకటి రెండు రోజుల్లో అన్ని సర్ధుకుంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుతం చోటు చేసుకొన్న సంఘటనలు టి కప్పులో తుఫాను లాంటివని ఆయన అభిప్రాయ పడ్డారు. ఈ ఎన్నికల్లో రాయచోటి చరిత్రను తిరగ రాస్తామని ప్రకటించారు.

# రాముడికి అభినందనల వెల్లువ

**ప్రభాతవార్త బ్యూరో ఫిబ్రవరి 24**



రాయచోటి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మండిపల్లి రాం ప్రసాద్‌రెడ్డిను శనివారం ఆపార్టీ అధినేత చంద్రబాబునాయుడు ప్రకటిం చడం తో అభిమానులు, కార్యకర్తల నుంచి అభినందలు వెల్లువెత్తాయి. మొదటి జాబితాలో ఆయన పేరు ఉంటుందని భావించిన నియోజకవర్గ ఆ పార్టీ శ్రేణులు ఉదయం 8.00గంటలకే రాయచోటిలోని ఆయన కార్యాలయానికి చేరు కున్నా రు. రాముడిని అభ్యర్థిగా ప్రకటించిన వెంటనే పెద్దఎత్తున బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. రాంప్రసాద్‌రెడ్డి పేరు ప్రకటించారనీ తెలుసు కున్న అన్ని మండలాల్లోని కార్యకర్తలూ రాముడికి శుభాకాంక్షలు తెలిజేసేందుకు అధిక సంఖ్యలో రాముడి కార్యాలయానికి చేరుకోవడంతో ఉదయం నుండి మండిపల్లి భవన్ కిటకిటలాడింది. శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి మండిపల్లి ధన్యవాదాలు తెలిపారు.

# గ్రామ స్వరాజ్యానికి ప్రతిరూపం గ్రామ సచివాలయాలు

### భవనాల ప్రారంభం కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

**చిన్నమండెం, ఫిబ్రవరి 24(ప్రభాతవార్త):**



గ్రామ స్వరాజ్యానికి ప్రతిరూపంగా జగనన్న ప్రవేశపెట్టిన గ్రామ సచివాల యాలు నిలుస్తున్నాయని వైఎస్ఆర్‌సీపీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శనివారం చిన్నమండెం మండలం బోనమలలో ఒకే ప్రాంగ ణంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, వైఎస్ఆర్ రైతు భరోసా, డా.వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్ భవనాలను మాజీ జెడ్పీ వైస్‌ఛైర్మన్ దేవనాధరెడ్డి తో కలిసి శ్రీకాంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్ గ్రామ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి దేశంలో ఎక్కడా లేని విధంగా పారదర్శకంగా, ప్రతిష్టాత్మకంగా గ్రామ స్థాయిలోనే ప్రజలకు సేవలందిస్తున్నారన్నారు. ప్రజా అవసరాల నిమిత్తం మండల, జిల్లా కేంద్రాలకు వెళ్లే అవసరంలేకుండా వ్యయ, ప్రయాసాలు లేకుండా చేశారన్నారు. వాలంటీర్ వ్యవస్థ ద్వారా ఇంటి ముంగిటకే సంక్షేమ పథకాలను అందజేస్తున్నారన్నారు. గ్రామ సచివాలయాలకు కోట్లాది రూపాయలతో శాశ్వత కార్యాలయ భవనాలను నిర్మించి పల్లెల మార్పుకు శ్రీకారం చుట్టారన్నారు. రాయచోటి నియోజకవర్గంలో 73 సచివాలయాల నిర్మాణాలకు గాను 67 పూర్తయ్యాయని, 70 రైతు భరోసా కేంద్రాల నిర్మాణాలకు గాను 60 పూర్తయ్యాయని, 60 విలేజ్ హెల్త్ క్లినిక్ నిర్మాణాలకు గాను 45 పూర్తయ్యాయన్నారు.

రైతులకు విజ్ఞాన కేంద్రాలుగా వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్రాలుగా ఉపయోగ పడు చున్నాయని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ రైతు సంక్షేమానికి కషి చేసి రైతు పక్షపాతిగా ప్రజల గుండెల్లో నిలిచా రన్నారు. వారి తనయుడు సీఎం జగన్ అదే బాటలో నడుస్తూ రైతుల సంక్షేమా నికి అనునిత్యం కృసి చేస్తున్నారన్నారు. ప్రతి పంటనూ రైతులు ఈ క్రాఫింగ్ చేయించుకోవాలన్నారు. రైతు భరోసా కేంద్రాలలో రైతులు పండించిన పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేస్తోందన్నారు. పంటలకు గిట్టుబాటు ధర కూడా కల్పించిందన్నారు.

వైద్యరంగంలో సీఎం జగన్ విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని శ్రీకాంత్ రెడ్డి, దేవనాధరెడ్డి అన్నారు. బోనమల వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్ నూతన భవనం ప్రారంభంలో శ్రీకాంత్‌రెడ్డి, దేవనాధరెడ్డి పాల్గొన్నారు. ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలతో పాటు గ్రామంలోనే వైద్యసేవలు అందుబాటులో ఉండేలా ప్రతి 2500 జనాభాకు వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్‌లను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ఇందులో బీఎస్సీ నర్సింగ్ అర్హత కలిగిన మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్లను నియమిం చారన్నారు. ఈ క్లినిక్‌లో 12 రకాల వైద్యసేవలు అందించడంతో పాటు 14 రకాల వైద్యపరీక్షలు నిర్వహిస్తారన్నారు. 65 రకాల మందులతో పాటు 67 రకాల బేసిక్ మెడికల్ ఎక్విప్ మెంట్ అందుబాటులో ఉంటుందన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి, సర్పంచులు నజీర్‌అహ్మద్, లక్ష్మిరెడ్డి, ఎంపీటీసీలు ఏజాస్‌ఆలీఖాన్, శ్యామ్‌చంద్ర, జేసీఎస్ మండలకన్వీనర్ చుక్కా అంజనప్ప, జేసీబీ శేఖర్, మురళి, రాజు, ఆనంద్, హసన్‌బాషా, భాస్కర్ నాయుడు, చంద్రపాల్, రెడ్డిశేఖర్, వెంకటేశ్వర్లు, మల్‌రెడ్డి, యహియాఖాన్, జహీర్‌ఖాన్, జయశంకర్‌రెడ్డి, బురాన్‌ఖాన్, రమణ, సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ గదులకు వేలం

### అధికారులను బెదిరించి మరీ వేలం నిర్వహించుకున్న అధికార పార్టీ నేతలు

### సిండికేట్ వ్యవహారాలపై నిస్సహాయకులైన అధికారులు



**పీలేరు, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**

స్థానిక మార్కెట్ యార్డులో మార్కెట్ కమిటీ గదులకు వేలం పాట శని వారం నిర్వహించారు. మేమంతా ఇప్పటికే ఒక కట్టుబాటుకు వచ్చాం, ఇప్పు డు మీరు వచ్చి కొత్తగా చెప్పాల్సింది ఏమీలేదు, మాకిష్టమైన విధంగా వేలం పాటలు నడపండి కుదరదంటే ఇక్కడి నుంచి కదిలేది లేదని అంటూ అల్టిమేటం ఇచ్చారు. అలా కుదరదు నిబంధనలు పాటించాలంటే వేలం పాటను వాయిదా వేస్తామని ప్రకటించిన అధికారులను అసభ్యంగా మాట్లాడుతూ వారిపైకి దూసు కెళ్లారు. మినిట్స్ పుస్తకం లాగేసుకుని చివరకు తమకు కావాల్సిన విధంగా వేలం పాట లను నిర్వహించుకున్నారు. వెరసి పీలేరులోని వ్యవసాయ మార్కెట్ కమిటీ గదుల అద్దె కోసం శనివారం అధికారులు ఏర్పాటుచేసిన బహిరంగ వేలం ప్రక్రి య కాగా నిర్బంధ ప్రక్రియగా ముగిసింది. దీంతో గదుల బహిరంగ వేలం ద్వారా మార్కెట్ కమిటీకి ఆదాయం పెంచుదామని తలచిన అధికారులు తమ పరువు కాపాడు కోవడానికి ఆపసోపాలు పడాల్సి వచ్చింది. అధికార కార్యక్రమా ల్లో వైసీపీ నాయ కులు మితిమీరిన జోక్యం, అంగీకరించని అదికారులపై దౌర్జన్యం చేయడానికి కూడా వెనుకాడకపోవడం వంటి అంశాలు శనివారం మరోసారి వెలుగుచూశాయి.

**వాయిదా కుదరదన్న అధికారులుః**

పీలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని 18 గదులు, ఒక క్యాంటీన్, మూడు గోదాములు, రెండు స్టెయిర్‌కేసు గదులు అద్దెలను బహిరంగంగా వేలం ద్వారి నిర్వహించాలని పాలకమండలి నిర్ణయించి ఆ మేరకు ఈనెల 17న పత్రికా ప్రకటన జారీ చేసింది. ఆక్రమంలో 118 మంది దరఖాస్తులు తీసుకుని నిబంధన లు మేరకు ధరావత్తులను డీడీల రూపంలో చెల్లించారు. వారిలో అధిక శాతం అధికార పార్టీ నేతలే ఉండడం, గదుల కోసం అధికారపార్టీలోనే కుమ్ము లాటలు వెలుగు చూడటంతో పాటు అదికారపార్టీ నాయకుల అధినాయ కత్వంపై తీవ్ర ఒత్తిడి రావడంతో వేలం పాటలను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు శుక్రవా రం సాయంత్రం మార్కెట్ కమిటీ ఛైర్మన్ యల్లయ్య ప్రకటించారు. అయి తే అప్పటికే గదుల వేలంలో అంతో ఇంతో సొమ్ము చేసుకుందామని సిండికేట్ ఏర్పా టు చేసుకున్న అధికార పార్టీ నాయకులుకు చుక్కెదురైంది. వేలం పాటలను ఎలాగైనా నిర్వహించి తీరాలని అటు మార్కెట్ కమిటీ పాలకవర్గం, ఇటు అధినా యకత్వం పై కొంతమంది ఒత్తిడి చేశారు. వేలం పాటలను తమ అనుమతి లేకుండా వాయిదా వేశారని వాయిదా వేయాలన్నా రద్దు చేయాలన్నా తమ అను మతి తీసుకోవాలని తమ అనుమతి లేకుండా తీసుకున్న వాయిదా నిర్ణయం చెల్ల దని వేలం పాటను నిర్వహించి తీరుతామని మార్కెటింగ్ శాఖ అధికారులు శని వారం ఉదయం తేల్చి చెప్పారు ఈమేరకు వేలం పాటలను తాము స్వయంగా నిర్వహిస్తామని రాష్ట్ర మార్కెటింగ్ శాఖ కడప ప్రాంతీయ సంచాలకులు రామాంజ నేయులు, అన్నమయ్య జిల్లా సహాయ సంచాల కులు త్యాగరరాజు శనివారం ఉద యం పీలేరుకు చేరుకుని వేలంపాట నిర్వహించేందుకు సన్నాహాలు చేశారు. దీం తో సిండికేటు ఏర్పాటు చేసిన అధికార పార్టీ నేతల్లో హర్షాతిరేకాలు వెల్లివిరి శాయి. వెను వెంటనే వారు తాము ఏర్పాటు చేసుకున్న సిండికేటు మేరకు వేలం పాటల్లో పాల్గొనేందుకు సిద్ధమయ్యారు.

**అధికారులపైకి దూసుకెళ్లిన వైసీపీ నేతలు**

వేలం పాట ప్రక్రియ ప్రారంభించిన కడప ప్రాంతీయ సంయుక్త సంచాలకులు రామాంజనేయులు మాట్లాడుతూ రూ.లక్ష ధరావత్తు చెల్లించిన వారు ఏగది వేలం లో నైనా పాల్గొనవచ్చునని చెప్పడంతో వైసాపీ నాయకులు ఆగ్రహించారు. ప్రతి గదికి విడిగా దరఖాస్తులు తీసుకున్నారని ఏగది కోసం దర ఖాస్తు చేసుకున్న వారు ఆగది వేలంలోనే పాల్గొనాలన్నారు.

# భగ్గుమన్న రమేష్‌కుమార్‌రెడ్డి అభిమానులు

### - నా అభిమానులతో చర్చించి నిర్ణయం తీసుకుంటా

### - మాజీ ఎమ్మెల్యే ఆర్. రమేష్‌కుమార్‌రెడ్డి

**రాయచోటి, ఫిబ్రవరి 24, ప్రభాత వార్త :**

రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ టికెట్ శనివారం తెలుగుదేశం పార్టీ మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డికి కేటాయించడం పట్ల మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్‌రెడ్డి పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ తమ అభిమానులతో కార్యకర్తలతో నాయకులతో సుదీర్ఘంగా చర్చించిన అనంతరం ప్రకటిస్తానని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తమను సంప్రదించకుండానే ఏకపక్ష నిర్ణయం తీసుకొని టికెట్ కేటాయించడం పట్ల ఆయన అసహనం వ్యక్తం చేశారు. తాము పార్టీలో 25 సంవత్సరాలుగా ఉంటూ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేశానని, అయితే పార్టీ అధిష్టానం పార్టీని అభి వృద్ధి పథంలో తీసుకొచ్చిన తర్వాత ఇతరులకు టికెట్ ఇవ్వడం పట్ల ఆక్షేపణ తెలిపారు. కుటుంబాన్ని వదిలి నియోజకవర్గ ప్రజలతో కార్యకర్తలతో నాయకుల తో ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కరిస్తూ పార్టీని ప్రగ తి పథంలో నడిపించినట్లు తెలిపారు. ప్రస్తుతం పార్టీ డబ్బుల సంచులకు అమ్ము డుపోతుందని, నీతి నిజాయితీ లోపించిందని ఆవేధన వ్యక్తం చేశారు. తమ తండ్రి ఆర్. రాజగోపాల్‌రెడ్డి తాను తెలుగుదేశం పార్టీ కొనసాగడం జరిగిం దన్నారు. ఇకపై తాను పార్టీకి ఒకటి రెండు రోజుల్లో నిర్ణయం తీసుకుంటానని తెలిపారు. రాయచోటి నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ మాజీ జడ్పిటిసిలు, ఎంపి టిసిలు, సర్పంచులు, పార్టీ అనుబంధ కార్యవర్గ సభ్యులు తమ పదవులకు తెలు గు దేశం పార్టీ సభ్యత్వాలకు రాజకీనామా చేసి పార్టీ జిల్లా అధ్యక్షునికి పంపారు.



**రమేష్‌కుమార్‌రెడ్డి వర్గం మూకుమ్మడిగా రాజీనామా**

తెలుగుదేశం పార్టీ అధిష్టానం రాయచోటి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి రమేష్‌కుమార్‌రెడ్డికి టికెట్ కేటాయించకుండా మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డికి కేటా యిం చడంతో టిడిపి అధిష్టానం నిర్ణయానికి వ్యతిరేకంగా శనివారం రమేష కుమార్‌రెడ్డి వర్గం మూకుమ్మడిగా రాజీనామా చేసింది. ఈ సందర్భంగా పట్టణం లోని బోస్‌నగర్‌లో గల టిడిపి కార్యాలయంలో మాజీ జడ్పిటిసి మల్లు నర్సా రెడ్డి, మార్కెట్ కమిటి మాజీ ఛైర్మన్లు, కాలాడి ప్రభాకర్‌రెడ్డి, మద్దిరేవుల రమేష్‌రెడ్డి, రాయచోటి పట్టణ టిడిపి అధ్యక్షులు బోనమల ఖాదర్‌వలి, నియోజక వర్గంలోని ఆరు మండలాల టిడిపి అధ్యక్షులు మురికినాటి (మిగతా 4వ పేజీలో)

# ఎంపీ సహకారంతో రూ. 17లక్షలు సీఎం రిలీఫ్ ఫండ్

రాజంపేట అర్బన్ ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



రాజంపేట మండలం సీతారాంపురం గ్రామానికి చెందిన కోడూరు మంజూ నాథ్ అనే యువకుడు కాలేయ వ్యాధితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాడు. మంజూనాథ్‌కు కాలేయ మార్పిడి చేయాలని వైద్యు లు చెప్పారు. ఎపి ఐఐసి రాష్ట్ర డైరెక్టర్ తంబేళ వేణుగోపాల్‌రెడ్డి ఎంపీ మిథునిరెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఆయన సీఎం దృష్టికి తీసుకెళ్లి సీఎం సహాయనిధి ద్వారా ఆదుకు నేందుకు నివేదికలు తెప్పించుకుని రూ.17లక్షలకు ఎన్ఓసి తెప్పించి ఇచ్చారు. ఎంపీకి, వేణుగోపాల్‌రెడ్డికి మంజూనాథ్‌రెడ్డి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# చెయ్యేరు నదిలో నిబంధనలకు వ్యతికేకంగా ఇసుక తవ్వకాలు

## జనసేన నేతల ఆరోపణ

రాజంపేట అర్బన్ ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



ఎన్‌జిటి నిబంధనలకు వ్యతిరేకంగా గుత్తేదారులు చెయ్యేరు నదిలో పెద్ద ఎత్తున ఇసుక తవ్వకాలు సాగిస్తున్నారని జనసేన నేతలు ఆరోపించారు. శని వారం జనసేన బాలరాజుపల్లి క్వారీ వద్ద జన సేన నేతలు తవ్వకాలను పరిశీ లించారు. హై లెవెల్ బ్రిడ్జికి తవ్వకాలు జరపడం దారుణమన్నారు. నదిలో రాళ్లు కనిపించే స్థాయిలో ఇసుకను లోతుగా తవ్వి తరలించారని పేర్కొన్నారు. పెద్దపెద్ద యంత్రాలతో ఇసుకను కొల్లగొడుతున్నారని ఆరోపించారు. నిర్దేశించిన లోతులో కాకుండా గుత్తేదారులు ఇసుక తవ్వుతున్నా అధికారులు చోద్యం చూస్తున్నారని అన్నారు. కలెక్టర్ జోక్యం చేసుకుని ఇసుక తవ్వకాలపై చర్యలు చేపట్టాలని కోరారు. జనసేన నేతలు రామా శ్రీనివాసులు, రామచంద్రయ్య పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మేడా

రాజంపేట అర్బన్ ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



రాజంపేట నియోజకవర్గంలో సీఎం సహాయనిధి కోసం దరఖాస్తు చేసిన అయిదు మంది బాధితులకు ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి శని వారం చెక్కులు పంపిణీ చేశారు. అనారోగ్య పరిస్థితుల్లో వైద్యం కోసం సీఎం సహాయనిధి కోరిన జి. రామ క్రిష్ణ, ఎం. మురళీమోహన్, షేక్ షంసాద్‌బేగం, బోగాశిరీష, ఉమ్మడి శెట్టి కుటుంబ సభ్యులకు చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఆపదలో ఉన్న తమ కుటుం బ సభ్యులకు సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు అందజేసిన ఎమ్మెల్యేలకు బాధితుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైసిపి నేతలు ఉమామహేశ్వర్‌రెడ్డి, గంగిరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, పృదీపరెడ్డి, రఘు రామిరెడ్డి పాల్గొన్నారు.

# ఎన్నికలకు అధికారులు సిద్ధంగా ఉండాలి

రాజంపేట అర్బన్ ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

ఎన్నికల షెడ్యూలు వచ్చేలోపు ఎన్నికల ప్రక్రియకు ఎంపికైన అన్ని స్థాయిల అధికారులు తమకు అప్పగించిన విధులకు సంబంధించి అవగాహన కలిగి సిద్ధంగా ఉండాలని రాజంపేట ఆర్‌డిఓ మోహన్‌రావు కోరారు. తిరుమల కన్వెన్షన్ సెంటర్‌లో నియోజకవర్గ స్థాయి బూతులెవెల్ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. తహాశీల్దారులతో పాటు సెక్టోరల్ అధికారులు, సూపర్‌వైజర్లు, డిఎల్‌ఓలు పాల్గొన్నారు. ఆర్‌డిఓ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు షెడ్యూలు వచ్చే లోపు అన్ని రకాల శిక్షణా కార్యక్రమాలు పూర్తి చేస్తామన్నారు. సమావేశంలో తహాశీల్దారు నరసింహకుమార్, ఇన్నునాథన్, ఆర్ఐ రాజేష్ పాల్గొన్నారు.

# ఘనంగా ఉరుసు మహోత్సవం

కమలాపురం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:



మండలంలోని పందిళ్లపల్లె గ్రామంలో శనివారం ఘనంగా ఉరుసు మహో త్సవం నిర్వహించారు. శ్రీశ్రీశ్రీ హజరత్ అఖాయి ఓ మౌలాయి వాలిది ముర్‌షది పీరె షరియత్ వ-తరిఖత్ షేక్ కామిల్ గైన్‌ఇమామ్ ఆల్ మారుఫ్ బిహి మత్లుబ్ అలీషాచిష్టి ఉల్ ఖాదరి ఆధ్వర్యంలో భక్తులు భక్తి శ్రద్ధలతో గంధం, ఉరుసు జరిపారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు, ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నాకు న్యాయం చేయండి

కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



తమ ఇంటికి సంబంధించిన పత్రాలు తమకు అందజేయాలని మా సోదరుడైన మార్కాపురం శ్రీనివాసులు బారి నుంచి తమకు ప్రాణ రక్షణ కల్పించాలని జేసీ లక్ష్మీదేవి ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ కడప మున్సిపాలిటీలోని వైవీ స్ట్రీట్‌లో రూ.60లక్షలతో ఆర్‌సీ మాడీ మిద్దెకు సంబంధించి దస్తావేజులు డిపాజిట్ చేశామన్నారు. అయితే నగరంలోని సాయిపేటకు చెందిన తమ సోదరుడు శ్రీనివాసులు ఆ భవాన్ని కూల్చి తమను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాడని అతనిపై చర్యలు తీసుకోవాలని తమకు రక్షణ కల్పించాలని ఉన్నతాధికారులను వేడుకుంటోంది.

# మట్కా బీటర్లు అరెస్ట్

ముద్దనూరు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

స్థానిక పట్టణ పరిధిలోని ప్రభుత్వ వైద్యశాల సమీపంలో మట్కా ఆడుతున్న వారిని శనివారం నాడు అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ మైనుద్దీన్ తెలిపారు. సీఐ దస్తగిరి ఆదేశాల మేరకు ఎస్సై తోటి సిబ్బందితో కలిసి మట్కా ఆడుతున్న షేక్ నూర్ బాషా ముద్దనూరు గ్రామం, షేక్ షబ్బీర్ బాషా జమ్మల మడుగు మండలం, గూడెం చెరువు గ్రామం, ఇరువునిరి అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 20,100 నగదు, రెండు మట్కా స్లిప్పులను స్వాధీన పరుచుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# భగ్గుమన్న రమేష్‌కుమార్‌రెడ్డి అభిమానులు

(మొదటి పేజీ తరువాయి)

వెంకట సుబ్బారెడ్డి, చిన్నరెడ్డెయ్య యాదవ్, బెల్లం నరసింహారెడ్డి, రవీంద్ర బాబు, జయరాంలతో పాటు ఐటిడిపి కన్వీనర్లు తెలుగు యువత కార్యదర్శులు, 10 మంది క్లస్టర్ ఇన్ చార్జిలు, 40 మంది యూనిట్ ఇన్‌చార్జిలు, 200 మందికి పైగా బూత్ ఇన్‌చార్జులు, మాజీ ప్రజాప్రతినిధులు తమ పదవుల తో పాటు పార్టీకి రాజీనామా చేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ఆరుగాలం పార్టీ కోసం కష్టపడడమే కాకుండా పార్టీ చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి అధికార వైసిపి ప్రభుత్వం వైఫల్యా లను ప్రజలకు తెలియజేస్తూ పార్టీని బలోపేతం చేస్తూ రాబోయే ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా ముందుకెళ్తున్న తరుణంలో ఎన్నో ఏళ్లుగా పార్టీని భుజ స్కందా లపై మోస్తున్న వారిని కాదని, పార్టీ అధిష్టానం తెలుగుదేశం పార్టీలోకి వచ్చిన వలస పక్షులకు టికెట్ కేటాయించడం బాధాకరంగా ఉందన్నారు. అందుకే అధిష్టా నం నిర్ణయం బాధ కలిగించడంతో మనస్థానంతో పార్టీలో ఉన్న పదవులతో పాటు పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్టు వారు ప్రకటించారు. తమ రాజీనామా పత్రాలను పార్టీ అధిష్టానానికి పంపనున్నట్లు వారు తెలియజేశారు.

# ప్రజలకు తక్కువ ఖర్చుతో వైద్య సేవలు

## - డా.బి.సురేష్‌కుమార్

కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



ప్రజలకు అవసరమైన అన్ని వైద్య సేవలు తక్కువ ఖరీదుతో అన్ని వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని డా.బి.సురేష్‌కుమార్ అన్నారు. ఆయన మాట్లాడుతూ గత 17 సంవత్సరాల నుంచి కడప నగరంలో వలమనాలజీ వైద్య సేవలు చేశానని ఇప్పుడు నూతన భవనంలోకి ఆసుపత్రిని మార్చడం జరిగిందని తెలిపారు. అతి తక్కువ ఖర్చుతో అన్ని రకాల ప్రజలకు వైద్యసేవలు అందుబాటులో ఉన్నాయని నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో బంధుమిత్రులు పాల్గొన్నారు.

# బాబు స్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ

కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



33వ డివిజన్‌లోని శివలింగం బీడీ ఫ్యాక్టరీ ప్రాంతంలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి, కడప నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాధవిరెడ్డి బాబు స్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు గడప గడకు వెళ్లి ప్రజలకు చంద్రబాబునాయుడు ప్రకటించిన సూపర్-6 పథకాలు వివరించారు. వచ్చే ఎన్నికల్లో తెదేపాను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో శ్రీదర్, అమృత్‌ఖాన్, సుధాకర్, మిధున్ కుమార్, కిరణ్, అఖిల్ కుమార్, రమణ, దేవతి రమణ, ఈశ్వరయ్య, ఉస్మాన్, గంగిశెట్టి వెంకటేష్, నాగరాజుఆచారి, శివప్రసాద్ తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగన్ పాలనలో పేదలందరికి సంక్షేమం

## ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పాలనలో పేద కుటుంబాల అందరికి సంక్షేమ పథకాల లబ్ధి చేకూరిందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక 8వ వార్డులో కౌన్సిలర్ రాగుల శాంతి ఆధ్వర్యం లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మరియు వారి సతీమని రాచమల్లు రమాదేవిలు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధి అయిన తనకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వుసి గెలిపించాలని ప్రజలను అభ్యర్ధించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ 9రోజులుగా నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారంలో భాగంగా వైసిపి శాసన సభ అభ్యర్ధిగా తనను, ఎంపీగా వైఎస్ అవినాష్ రెడ్డిని, ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్ రెడ్డిని గెలిపించి సంక్షేమం, అభివృద్ధిని కొనసాగించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజలు మంచి చేసిన వారికే ఓటేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు, మున్సిపల్ వైస్‌చైర్మెన్‌లు పాతకోట బంగారు మునిరెడ్డి, సీఎస్ ఖాజామొహిద్దీన్, కౌన్సిలర్ రాగుల శాంతి, వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, రాయల సీమ పోలీస్‌కంప్లైంట్ అథారిటి సభ్యులు కాకర్ల నాగశేశారెడ్డి, వైసీపీ పట్టణ అధ్యక్షులు కామిశెట్టి బాబు, వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి పగిడాల దస్తగిరి, ఏపీఎంఆర్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి సుధాకర్ మాదిగ మరియు వైసీపీ ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న అన్నదానం

ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పట్టణంలో సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్య క్షులు, శ్రీకృష్ణాలయ యాదవ సేవకమిటి అధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం ప్రతి పౌర్ణమి అన్నదాన కార్యక్రమం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. అందులో భాగంగా శనివారం స్థానిక మైదుకూరు రోడ్డులో అన్వర్ హాలు దగ్గర టూటౌన్ పోలీస్‌స్టేషన్ సమీపంలోని పెద్దమ్మ చిన్నమ్మ తల్లి దేవాలయం దగ్గర ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సంధర్భంగా చుట్టుప్రక్కల ప్రాంతాల నుండి వచ్చిన ప్రయాణీకులు పట్టణంలోని నిరాశ్రయులు నిరుపేదలు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని తమ సంతృప్తిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో చల్లా రవిశంకర్ యాదవ్, మూర బోయిన శ్రీనివాసయాదవ్, సీతంపల్లి రమణ, నల్లం రవిశంకర్, యేసునాధఔడ్డి, శివ, బోడెం ప్రసాద్, జయచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణాపై టిడిపి ఆందోళన

ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు నియోజకవర్గం సీతంపల్లె పంచాయతీలోని రేగళ్ల పల్లె గ్రామం వద్ద ఉన్న పెన్నానది తీరాన అక్రమ ఇసుక రవాణాకు వ్యతిరేకంగా టిడిపి ఇన్చార్జీ జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ అనాలోచిత చర్యల వల్ల ఇసుక అక్రమంగా తరలిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని డిమాండ్ చేస్తూ పెన్నానదిలో నిరసనకు దిగా మన్నారు. కార్యక్రమంలో సీతంపల్లె సర్పంచ్ చంద్రమోహన్, లాయర్ చంద్ర శేఖర్, కల్లూరు నరసింహారావు, తాళ్లమాపురం అంకిరెడ్డి, ప్రొద్దుటూరు నియోజక వర్గ అబ్జర్వర్ ఏవీఆర్ ప్రసాద్, జనసేన మాదాసు మురళీ, రాజుపాళెం మండల కన్వీనర్ ధనిరెడ్డి విశ్వనాథరెడ్డి, రాజుపాళెం మాజీ సర్పంచ్ సానా వెంకట సుబ్బారెడ్డి, వెలవలి పద్మనాభరెడ్డి, కడప పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆవుల దస్తగిరయ్య, బొమ్మిరెడ్డి ప్రసాద్, శూలం శివప్రసాద్, లక్ష్మిదేవి, పొట్టిపాటి గంగాధర్ మరియు టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంబరాల్లో తెలుగుదేశం పార్టీ శ్రేణులు



ఖాజీపేట, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

మైదుకూరు నియోజకవర్గం టిడిపి-జనసేన ఉమ్మడి అభ్యర్థిగా టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు పుట్టా సుధాకర్ యాదవ్ పేరు ప్రకటించిన సంధర్భంగా ఖాజీపేట మండల తెలుగుదేశం నాయకులు టపాసులు కాల్చి, స్వీట్లు పంచారు. శనివారం స్థానిక బస్టాండ్ కూడలిలో టిడిపి మండల కన్వీనర్ లక్ష్మిరెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు, మండలంలోని కార్యకర్తలు బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచుకున్నారు. అనంతరం ఐటిడిపి మండల అధ్యక్షుడు పాపన మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ ఏప్రిల్ నెలలో సాధారణ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పుట్టా సుదాకర్ యాదవ్ ఘణవిజయం సాధించడం ఖాయం అన్నారు. మండలంలో కార్యకర్తలందరం సమిష్టి కృషి చేసి మండలంలో అత్యధిక మెజార్టీ టిడిపికి వచ్చేటట్లు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దాసరి శ్రీనివాసులు, సిద్ధార్ధ, ఖదిరుల్లా, పల్లె గంగాధర్, ఎంపీటీసీ భాస్కర్‌రెడ్డి, రాముయాదవ్, ఓబుల్‌రెడ్డి, వీరయ్య, హబీబ్ పాల్గొన్నారు.

# అప్పనపల్లె వాసుల తాగునీటి కష్టాలు

ఖాజీపేట, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



ఖాజీపేట మండలంలోని పలు గ్రామాల్లో వేసవికి ముందే ప్రజలకు తాగునీటి కష్టాలు మొదలయ్యాయి. అప్పనపల్లె పంచాయతీలో వారం రోజులుగా నీటి సమస్యతో గ్రామస్థులు ఇబ్బంది పడు తున్నారు. తాగునీటి సమస్య పరిష్కరించాలని అధికారుల దృష్టికి తీసుకువెల్లిన అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. బోర్లకు నీరు అందని చోట తక్షణమే అదనపు పైపులు బిగించి, మోటార్లు కాలిపోయిన చోట వాటి స్థానంలో కొత్త వాటిని బిగించాలన్నారు. ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి నీటి సరఫరాకు చర్యలు చేపట్టాలని గ్రామస్థులు కోరారు.

# టిడిపి మైనార్టీ నాయకులు సంబరాలు

ఖాజీపేట, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



మైదుకూరు టిడిపి జనసేన ఉమ్మడి అభ్యర్ధిగా పుట్టా సుధాకర్ యాదవ్ పేరు ప్రకటించిన సందర్భంగా ఖాజీపేట మండలంలో టిడిపి మైనార్టీ నాయకులు సిద్దారం ఖదీరుల్లా ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, పటాకులు కాల్చి స్వీట్స్ పంచారు. పుట్టా సుధాకర్‌కు టికెట్ కన్ఫామ్ అయినందున ఆయన గెలుపుకు కృషి చేస్తామన్నారు. ఎప్పుడూ రానీ మెజార్టీ ఖాజీపేట మండలంలో రావాలని అల్లాకు ప్రార్ధన చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి మైనార్టీ నాయకులు సిద్ధారం ఖదీరుల్లా, కేకే బ్రదర్స్, జెండాల మాభాష పాల్గొన్నారు.

# చర్చకు దారి తీస్తున్న బ్యానర్లు

ముద్దనూరు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



ముద్దనూరు పట్టణంలో పులివెందుల రోడ్డు కడప రోడ్డుతో పాటు కొర్రపాడు గ్రామం వద్ద పెట్టిన బ్యానర్లు ప్రజల్లో చర్చకు దారి తీస్తున్నాయి. పట్టణం లోని ముద్దనూరు పులివెందుల రోడ్డు, మరియు కడప మార్గంలో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు 'అరెత్తాయి..ఇట్నే సూచ్చువుండు' అని రాసి అందులో పండు మిరపలో మనిషి ఉండి చూపుడు వేలుతో చూపిస్తున్నట్లు బ్యానర్లు ఏర్పాటుచేశారు. ఈ బ్యానర్లు పట్టణంలోనే కాకుండా ప్రొద్దుటూరు జమ్మలమడుగు నియోజకవర్గాల్లో ఏర్పాటుచేయడం గమనార్హం. ఈ బ్యానర్లు ఎన్నికల సమయంలో వెలిశాయి, ఎక్కడ చూసిన ఈ ఫ్లెక్సీలపైనే చర్చ నడుస్తుంది. ఈ బ్యానర్ దేనికి సంకేతమో అని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు.

# అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టివేత

ముద్దనూరు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

పట్టణ పరిధిలోని రైల్వేస్టేషన్ ఆవరణలో శనివారం తెల్లవారుజామున తెలంగాణ నుంచి వచ్చే రైలు దిగి పోలీసులను చూసి అనుమానాస్పదంగా పారిపోతుండగా సీఐ దస్తగిరి తోటి సిబ్బందితో వెంబడించి వారి వద్ద ఉన్న బ్యాగులను పరిశీలించగా అందులో అక్రమంగా తెలంగాణ రాష్టానికి చెందిన మద్యం సీసాలను స్వాధీన పరచుకున్నట్లు తెలిపారు. తొండూరు మండలం ఇనుగనూరు గ్రామానికి చెందిన గురు ప్రశాంతరెడ్డి వద్ద నుండి 7ఇంటిరియల్ బ్లూ, 3మ్యాన్షన్ హౌస్ మద్యం సీసాలు, గంగా సురేందర్ రెడ్డి వద్ద నుంచి 11మద్యం సీసాలను స్వాధీన పరుచుకొని కేసు నమోదు చేసినట్లు సీఐ పేర్కొన్నారు.

# కోదండరామ స్వామి దేవాలయ పునఃనిర్మాణంనకు టెండర్లు

ముద్దనూరు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

శ్రీ కోదండరామ స్వామి దేవాలయ పునఃనిర్మాణంనకు ఈ-ప్రోక్యూర్‌మెంట్ ద్వారా టెండర్లు కోరినట్లు ధర్మకర్త ఓ ప్రకటనలో కోరారు. టెండర్లు పిలవడానికి సబ్జెక్ట్ ఆలయ కార్యనిర్వాహక అధికారి మరియు 3, 4, 5 ఉదహరించిన నిబంధనల ప్రకారం అమలు చేసిన పని ద్వారా ప్రాసెస్ చేస్తారన్నారు. పని పూర్త యిన వెంటనే పూర్తి నివేదికను ఆమోదించి, అమలు సమయంలో ఏదైన విచలనం పనిని అమలు చేయడానికి మందే ఆమోదింపబడుతుందన్నారు. 60 లక్షల రూపాయలతో అంచనా వేయడం జరిగిందన్నారు. టెండర్. ఏపీఈ ప్రోక్యూర్‌మెంట్.జీఓవీ.ఇన్ వెబ్‌సైట్ ద్వారా చూడగలరని తెలిపారు.

# వైసిపి కౌన్సిలర్ మునీర్ టిడిపిలో చేరిక

ప్రొద్దుటూరు అర్బన్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు మున్సిపాలిటీ 19వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ షేక్ మునీర్ టిడిపి పార్టీలో చేరారు. స్థానిక 19వ వార్డులో టిడిపి రాష్ట్ర నాయకుడు సీఎం సురేష్‌నాయుడు ఆధ్వర్యంలో కౌన్సిలర్ షేక్ మునీర్ అతని అనుచరులు టిడిపి కండువా కప్పుకున్నారు. అనంతరం 19వ వార్డులో బాబుష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లెల లింగారెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి వీఎస్ ముక్తియార్, ప్రొద్దుటూరు మాజీ పట్టణ అధ్యక్షుడు ఈవి సుధాకర్ రెడ్డి, తెలుగు యువత జిల్లా అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు, టిడిపి నాయ కులు, కార్యకర్తలు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# టిడిపి - జనసేన ఉమ్మడి అభ్యర్ధి పుట్టా

మైదుకూరు పిబ్రవరి 24, ప్రభాత వార్త

మైదుకూరు టిడిపి - జనసేన ఉమ్మడి అభ్యర్థిగా పుట్టా పుధాకర్ యాదవ్‌ను అధిష్టానం ప్రకటించడంతో మైదుకూరులో టిడిపి అభిమానులు, కార్యకర్తలు భాణ సంచా పేల్చి స్వీట్లు తినిపించుకుంటు సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డు చైర్మెన్ శ్రీనివాసులు, పట్టణ అధ్యక్షులు దాసరి బాబు,దనపాల జగన్, కటారి కిష్ణ, పాలమాబు,లక్ష్మి నారాయణ, ఆకుల క్రిష్ణయ్య, రాధా క్రిష్ణ,గోపాల్ తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ఎస్సైని కొట్టి గాయపరిచిన కేసులో 7గురికి రిమాండ్

మైదుకూరు పిబ్రవరి 24, ప్రభాత వార్త

మైదుకూరు మునిసిపాలిటీ పరిధిలోని చిన్నయగారిపల్లె గ్రామంలో గురువారం రాత్రి సమయంలో ఎస్సైపైన జరిగిన దాడిలో శనివారం 7గురిని అరెస్టు చేసి రిమాండుకు పంపినట్లు ఎస్సై ఘన మద్దులేటి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం చిన్నయ్యగారిపల్లెకు చెందిన ఓబుగాని శివప్రసాద్ (26) తండ్రి సాంబయ్య మునుపు తెలంగాణలోని నల్గొండ జిల్లా చందంపేట మండలానికి చెందిన కొంత మంది దగ్గర జీవాలు కొని వాటికి సంబందించిన డబ్బు విషయంలో చందంపేట పోలీసుస్టేషన్‌లో కేసు నమోదు చేయడం జరిగిందని ఆ కేసుకు సంబంధించి చందంపేట ఎస్సై, మరో ఇద్దరు సిబ్బందితో చిన్నయ్య గారిపల్లెకు రావడం జరిగిందని వారిని అరెస్టు చేయడానికి ప్రయత్నిం చడంలో జరిగిన గోడవలో ఒక ఎస్సై, ఇద్దరు సిబ్బందికి గాయాలు కావడంతో వారిని చికిత్స నిమిత్తం ప్రొద్దుటూరు ప్రభుత్వ అసుపత్రికి తరలించారన్నారు. అనంతరం ఒబుగాని శివప్రసాద్ మరో ఏడుగురిపైన 324,322,307,427 ఐపిసి సెక్షన్‌ల కింద కేసు నమోదు చేయడం జరిగిందన్నారు, ఈ కేసులో ముద్దా యి లైన వారిని శనివారం మధ్యాహ్నం యల్లంపల్లె సమీపంలోని తిరుమల నాథస్వామి ఆలయం సమీపాన అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్సై ఘన మద్దులేటి తెలిపారు.

# ప్రభుత్వ పురుషుల కళాశాలలో జంతు శాస్త్ర విద్యార్థుల పరిశోధనా పత్రాల సమర్పణ

వైవీయూ ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



ప్రభుత్వ పురుషుల కళాశాలలో ద్వితీయ నాలుగో సంవత్సరం చదువుతున్న విద్యార్థులు జాతీయ స్థాయి సెమినార్లో పరిశోధన పత్రాలు సమర్పించడం పట్ల డాక్టర్ జి రవీంద్ర నాథ్ సంతోషాన్ని వ్యక్తం చేశారు. విద్యార్థులలో పరిశోధన పట్ల ఆసక్తిని కలిగించటానికి ఇటువంటి పత్ర సమర్పణలు ఎంతగానో తోడ్పడతాయని విద్యార్థులు ముందు ముందు మన కళాశాలలో వివిధ కళాశాలలో, విశ్వవిద్యా లయాలలో నిర్వహించేటటువంటి జాతీయ అంతర్జాతీయ సెమినార్లలో పత్ర సమ ర్పణ చేయాలని సూచించారు. డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగాలు శ్రీ రామకృష్ణ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కోయంబత్తూర్ వారు నిర్వహించినటువంటి జాతీయస్థాయి సదస్సులో విద్యార్థులు పత్ర సమర్పణ చేశారు. జంతు శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ పి రవి శేఖర్ సమ న్వయంలో ద్వితీయ సంవత్సరం చదువుతున్నటువంటి మహేశ్వరి వసుంధర, శోభారాణి, పచ్చదనాన్ని పెంపొందించడంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి నూతన సంస్కరణలు అనే అంశం పైన, డాక్టర్ వై సావిత్రి సమన్వయంతో నాలుగవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు శ్వేత, వేణు, ఆంజనేయులు నాయక్ భారతదేశంలో సస్య సమగ్ర అభివృద్ధిని పెంపొందించడంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రవేశపెట్టిన నూతన విధి విధానాలు అనే అంశం పైన పత్ర సమర్పణ చేశారు. ఈ సదస్సులో వివిధ కళాశాలలకు చెందిన అధ్యాపకులు విద్యార్థులు సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించడానికి గ్రీన్ ఫైనాన్స్ ఏ విధంగా ఉపయోగ పడుతుంది అనే అంశం గురించి వివరించారు. ఈ విషయమే విద్యార్థులు మాట్లాడుతూ పత్ర సమర్పణం చేయడం ద్వారా ఎన్ని విషయాలు నేర్చుకున్నామని ముందు ముందు అనేక అంతర్జాతీయ స్థాయి సెమినార్లో పత్రి సమర్పణ చేస్తామని తెలియజేశారు. కార్య క్రమంలో పత్ర సమర్పణ చేసిన విద్యార్థులకు ప్రధాన చార్యులు డాక్టర్ జి రవీంద్రనాథ్ సర్టిఫికెట్లను ప్రధానం చేశారు విద్యార్థులను ప్రోత్సహించిన డాక్టర్ పి రవిశేఖర్ డాక్టర్ వై. సావిత్రిలను అభినందించారు

# ప్రయాణికుల, వాహనదారుల పరిస్థితి దారుణం



మైదుకూరు రూరల్,ఫిబ్రవరి 24,ప్రభాతవార్త:

కడప జిల్లా మైదుకూరు మండలంలోని బద్వేల్ రోడ్డులో జీవి సత్రం ఏరియా రైతులకు ప్రయాణీకుల వాహనదారుల పరిస్థితి చాలా దారుణంగా ఉందని రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షులు ఏ.వి రమణ అన్నారు.నేషనల్ హైవే రోడ్డు వర్క్ కు వినియోగించు కోవడంతో రోడ్డుపై విపరీతంగా దుమ్ము,ధూళి ఏర్పడడం అంతేకాకుండా వాహనదారులకు దారి కనిపించకుండా వైట్ శుద్ధ విపరీతంగా రోడ్డుపై తెల్ల పొరగా ఏర్పడడం కంటిలలో తెల్లటి శుద్ధ పడుతుండడంతో ప్రమాదాలు జరిగే అవకాశం కూడా ఉన్నట్లు ప్రజలు తెలియజేశారు. రోడ్డు వర్క్ జరిగే ప్రదేశాలలో వాహన దారులకు ఎక్కడ సూచిక బోర్డు ఏర్పాటు చేయకపోవడం తగిన చర్యలు చేపట్టడంలో నిర్లక్ష్య వైఖరి తో కాంట్రాక్టర్లు పని చేస్తున్నట్లు స్థానికులు వాపోతున్నారు. నిర్లక్ష్యంతో కాంట్రాక్టర్లు పనులు చేపడితే జరిగే పరిణామాలకు వారే బాధ్యులని అలా జరగకుండా రోడ్డు వరకు జరిగే ప్రదేశాలలో తగు చర్యలు చేపట్టాలని సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో స్థానిక ప్రజలు అడ్డుకోవడమే కాకుండా ఆందోళనలు చేపడతామని తెలియజేశారు.

# దినసరి ఆటో గేట్‌ను రద్దు చేయాలి

## ఏఐటియుసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగసుబ్బారెడ్డి



మైదుకూరు పిబ్రవరి 24,ప్రభాత వార్త

ఏఐటియూసీ అనుబంధ రంగమైన ఆటో వర్కర్స్ యూని యన్ ఆధ్వర్యంలో స్థానిక మునిసి పాలిటీ కార్యాలయం దగ్గర జరుగు తున్న దినసరి బస్టాం డు వేలం పాటను అడ్డుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన ఏఐటి యూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.నాగసుబ్బారెడ్డి మాట్లాడుతూ స్వయం శక్తితో ఆటోలు నడుపుకుంటూ జీవనం సాగిస్తూన్న ఆటో కార్మికులకు దినసరి గేటు వసూలు చేయడం దుర్మార్గకరమని రాష్ట్రంలో ఏ మునిసిపాలిటీలో కూడా ఆటోలకు దినసరి గేటు వసూలు చేయడం లేదని ఒక్క మైదుకూరులోనే వసూలు చేయడం భాధకరమని అన్నారు. ఒకవైపు పెట్రోలు, డిజలు విపరీతంగా పెరిగా యని వాటికి తోడు నిత్యవసర సరుకులు ఆకాశాన్ని అంటుతున్నాయని అలాగే పోలీసు వారి వేధింపులు ఎక్కువయ్యాయని ఇలాంటి సందర్భంలో దినసరి గేటు రుసుము వసూలు చేయడం బావ్యం కాదని ఇప్పటికైన ఆటోలపై గేటు ఎత్తి వేయాలని డిమాండు చేశారు. ఈసందర్భంగా మునిసిపల్ కమీషనర్ జబ్బార్ మియాకు, మునిసిపల్ చైర్మెన్ మాచనూరు చంద్రకు వినతి పత్రం అందజేయడం జరిగింది. కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యదర్శి శ్రీరాములు, ఏఐటియూసీ నాయకులు ఎస్.షావలి, బి.పీరయ్య, ఖాధర్ బాషా, బాబు, షాబుద్దిన్, చిన్న ఖాధర్ పాల్గొన్నారు.

# పేదలకు ఇళ్లు నిర్మించలేని జగన్ అవసరమా..

## - బీజేపీ జిల్లా అధ్యక్షులు వంగల శశిభూషణ్‌రెడ్డి

కడప కార్పొరేషన్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



అవినీతి అరాచక మాఫియా పాలనకు చరమగీతం పాడాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు వంగల శశి భూషణ్‌రెడ్డి ప్రజలకు పిలుపు నిచ్చారు. పేదలకు ఇళ్లు నిర్మించి ఇవ్వలేని జగన్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజానీకానికి అవసరం లేదన్నారు. కేంద్రం 40లక్షలకు పైగా ఇళ్లు రాష్ట్రానికి కేటాయించగా 20లక్షల గృహాలు మంజూరు చేసిందన్నారు. అందులో కనీసం ఆరు లక్షల గృహాలు కూడా నిర్మించలేని దౌర్భాగ్యస్తితిలో జగన్ ప్రభుత్వం ఉందని ధ్వజమెత్తారు. జగన్ ప్రభుత్వానికి సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్తారన్నారు. శనివారం కడప నగరంలో కడప పాత బస్టాండు, మాచుపల్లి బస్టాండులో ప్రజా పోరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నేత శశిభూషణ్‌రెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, బాలకృష్ణ యాదవ్, బొమ్మన సుబ్బరాయుడులు ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. వైసీపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో చేపడుతున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో అవినీతి, అరాచక పాలన సాగుతోందని ఎస్సీ, ఎస్టీ, మహిళలు, పత్రికలపైన దాడులు జరుగుతున్నాయని బాధను వ్యక్తం చేశారు. రైతులను నట్టేట ముంచిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటువంటి అరాచక మాఫియా దోపిడీ ప్రభుత్వం రాష్ట్ర ప్రజానీకానికి అవసరం లేదన్నారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు జిల్లా కన్వీనర్ బమ్మల సుబ్బరాయుడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లక్ష్మీనారాయణరెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పద్మావతి, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట సుబ్బారెడ్డి, జిల్లా ఆఫీసు సెక్రటరీ లక్ష్మణరావు, బీజేవైఎం రాష్ట్ర నాయకులు బత్తల పవన్‌కుమార్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు బొమ్మన విజయ్, జిల్లా కార్యదర్శి శాలివాహన, జిల్లా ట్రెజరర్ మునగా సతీష్, రామకృష్ణరెడ్డి, ఓబులేసు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు పోలీసుల నోటీసులు

కలికిరి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:



మండలంలోని పలువురు ఉపాధ్యాయులకు కలికిరి సీఐ ఆర్.మోహన్ తమ సిబ్బంది ద్వారా ఉపాధ్యాయులకు నోటీసులు ఇప్పించారు. ఈ నెల27న ఉద్యోగ సంఘ నాయకుల పిలుపు మేరకు పాత పింఛను పునరుద్ధరణ కోసం ఉద్యోగుల పెండింగ్ బకాయిలపైన ఏపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఛలో విజయవాడ ధర్నా కార్యక్రమానికి పిలుపు నివ్వడం జరిగింది. చలో విజయవాడ కార్యక్రమానికి అనుమతి లేదని ముందస్తుగా నోటీసులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుళ్లు నాగభూషణం, హోంగార్డు మధుసూదన్‌బాబు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కలికిరి టీడీపీ నాయకుల సంబరాలు

కలికిరి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:



పీలేరు నియోజకవర్గం తెదేపా అభ్యర్థిగా నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డిని తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడు ప్రకటించడంతో కలికిరి మండలంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. తెదేపా అభ్యర్థిగా కిశోర్‌కుమార్‌రెడ్డి పేరు ఖరారు అయినప్పటికీ శనివారం తెదేపా అధిష్టానం ప్రకటించిన జాబితాలో మొదటగా తమ నాయకుడి పేరు ఖరారు కావడంతో తెదేపా నాయకులు, కార్యకర్తల్లో ఆనందం వెల్లివిరిసింది. తమ నాయకుడిని ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని తెలిపారు.కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటు జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు వాసనూరి చంద్రశేఖర్, చీకటిపల్లె మాజీ సర్పంచ్‌సుధాకర్‌రెడ్డి, తెదేపా నాయకులు కంభ వెంకటరమణారెడ్డి, సర్పంచ్ రెడ్డిరామ్, ఎస్సీ సెల్ అగస్టీశ్వర్, జనార్ధన్‌గౌడ్, టీడీపీ యువ నాయకులు రాఘవేంద్రరావు, వాసనూరి చిన్నరెడ్డయ్య, వెంకటపతి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ఉర్దూకవి మహమ్మద్‌ఖాన్‌కు సన్మానం

మదనపల్లె, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :



ఉపాధ్యాయుడు, ఉర్దూకవి పఠాన్ మహమ్మద్‌ఖాన్‌ను హాజరత్ ఖాజాఫీర్ మస్తాన్‌వల్లీ దర్గా కమిటీ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. వాల్మీకిపురంలోని ఉరుసు మహోత్సవాల్లో భాగంగా ఆయనను సన్మానించారు. ఈసందర్భంగా కమిటీ ప్రతినిధులు సందాని, మహమ్మద్‌గౌస్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ ట్రాన్స్‌పోర్ట్ కమీషనర్ ఆదార్ మెహిద్దీన్‌లు మాట్లాడుతూ మహమ్మద్‌ఖాన్ సాహితీ సేవలు అభినందనీయమన్నారు. కవి సమ్మేళనంలో మహమ్మద్ ప్రవక్త హజరత్ మహమ్మద్‌పై నాత్ కవితా దానం చేసిన మహమ్మద్‌ఖాన్‌కు దర్గా కమిటీ సభ్యులు సత్కరించారు.

## రానున్నది టిడిపి ప్రభుత్వమే

పార్లమెంటరీ నేత ఆర్‌జె.వెంకటేష్

మదనపల్లె, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :

వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని రాజంపేట టిడిపి పార్లమెంటరీ నేత ఆర్‌జె.వెంకటేష్ తెలిపారు. శనివారం మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, జనసేన పార్టీ పవన్‌కళ్యాణ్‌లు సంయుక్తంగా పొత్తులో భాగంగా ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రకటించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా పీలేరు ఎమ్మెల్యే అభ్యర్థిగా నల్లారికిషోర్‌కుమార్‌రెడ్డిని ప్రకటించడం పట్ల నిమ్మనపల్లె సర్కిల్‌లో ఆయన అనుచరులతో కలసి బాణసంచాపేల్చి స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు మార్పు కోరుతున్నారని వచ్చే ఎన్నికల్లో టిడిపి, జనసేనలు గెలిపొంది. ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దొరస్వామినాయుడు, రామ్మూర్తి, విజయమ్మ, గణేష్ పాల్గొన్నారు.

## నిస్సార్‌కు ఎంపిటిసిచే విందు

రామసముద్రం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :



మండల కేంద్రంలో పర్యటనకు విచ్చేసిన నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్ అహ్మద్‌కు స్థానిక ఎంపిటిసి మస్తాన్ స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. ఎంపిటిసి ఇంటికి ఆహ్వానం పలికి విందు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ విందు కార్యక్రమంలో స్థానిక వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని వైకాపా బలోపేతంపై చర్చించుకోవడం జరిగింది. రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యేను నన్ను, ఎంపి అభ్యర్థిగా మిథున్‌రెడ్డిని గెలిపించుకోవాలని కార్యకర్తలకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులతో పాలు ఇతర ప్రజలు పాల్గొన్నారు.

## ప్రతి మహిళా విద్యాచట్టంపై అవగాహన కలిగి ఉండాలి

ఎంపిపి దస్తగిరిసాబ్

కురబలకోట, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :



మండలంలోని మహిళా సంఘాలకు విద్యాహక్కు చట్టంపై అవగాహన కార్యక్రమాన్ని శనివారం ఎంపిపి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఎంపిపి దస్తగిరి సాబ్ హాజరై మాట్లాడుతూ విద్యార్థులకు ఉచిత ప్రవేశాలు నిర్వహించాలని, మహిళలు దేశభవిష్యత్తుకి తోడ్పడుతారని ప్రతి మహిళ విద్యాహక్కు చట్టంపట్ల అవగాహన తప్పకుండా కలిగి ఉండాలని సూచించారు. ఈ ఏడాది నుంచి 25శాతం మందికి ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత సీట్లు కల్పిస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి ద్వారకనాథ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ -2 శ్రీనివాసులు, ఏపిఎం నీరజ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ ఆత్మహత్యాయత్నం

– పరిస్థితి విషమించడంతో రిమ్స్‌కు తరలింపు

వీరబల్లి, ఫిబ్రవరి 24, ప్రభాత వార్త :

మండలంలోని సోమవారం పంచాయతీలోని కమ్మపల్లికు చెందిన ఆటో డ్రైవర్ ఆర్. శేషయ్య నాయుడు శనివారం పోలీసులు కొట్టారని, స్టేషన్‌లోనే వాయిస్ స్మాయిల్ తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. స్థానికులు బంధువులు తెలిపిన కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. శేషయ్యనాయుడు అన్న రమేష్‌నాయుడు ఇరువురి కుటుంబీకులు స్వగ్రామమైన కమ్మపల్లిలో ఇరువురి కుటుంబాలు ఘర్షణ పడ్డారు. దీంతో శేషయ్యనాయుడుపై అన్న రమేష్‌నాయుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు మేరకు పోలీసులు విషయం తెలుసుకోకుండా శేషయ్యనాయుడుని చితకబాదారు.తన తప్పు లేనప్పటికి పోలీసులు తనను కొట్టడంతో మనస్థాపానికి గురై సూపర్‌వాస్మాయిల్ తాగి పోలీసు స్టేషన్ గేటు వద్దనే తాగి పడిపోయాడు. అది గమనించిన పోలీసులు 108 వాహనంతో రాయచోటికి తరలించారు. అక్కడ పరిస్థితి విషమించడంతో కడపలోని రిమ్స్‌కు తరలించినట్లు వారి బంధువులు తెలిపారు. అన్నదమ్ముల ఘర్షణలో ఇరువురిని పిలిపించి విచారించి మందలించి కొట్టకుండా ఉండి ఉంటే ఇలాంటి పరిస్థితి ఉండేది కాదని బంధువులు తెలుపుతున్నారు. పోలీసుల తీరు పట్ల అతని భార్య, పిల్లలు, బంధువులు, ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

## ఆసరా మహిళలకు ఓ కల్పవృక్షం

నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్

నిమ్మనపల్లె, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :



వైఎస్ఆర్ ఆసరాతో మహిళలకు కల్పవృక్షం లాంటిదని వైకాపా నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్ తెలిపారు. శనివారం నియోజకవర్గం నిమ్మనపల్లె మండలంలోని డ్వాక్రా మహిళలకు తెలుగు హైస్కూల్ మైదానంలో నాల్గవ విడత వైఎస్ఆర్ ఆసరా చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి నరసింహులు అధ్యక్షత ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతోనే ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గత నాలుగు విడతలుగా వైఎస్ఆర్ ఆసరా పథకం పేరుతో చెక్కులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రతి మహిళా ఆర్థికంగా అభివృద్ధి చెందినపుడే సమాజం యదావిధిగా అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రభుత్వ పథకాలను మహిళలు అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా వైకాపా ప్రభుత్వం నిరుపేదల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. అనంతరం వాలంటీర్లకు సన్మాన కార్యక్రమం నిర్వహించి వారు చేస్తున్న సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో నరేష్‌కుమార్‌రెడ్డి, షమీంఅస్లాం, ఎంపిపి నరసింహులు, మండల నాయకులు రమణారెడ్డి, రెడ్డిశేఖర్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, సాయిప్రసాద్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్ రెడ్డి, ముఖాసిత్, అధికసంఖ్యలో మహిళలు, సర్పంచ్‌లు, ఆర్‌బికే ఛైర్మెన్‌లు, ఎంపిటిసిలు, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌ను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోండి

సీనియర్ సివిల్‌జడ్జి కె.రవి

పీలేరు, ఫిబ్రవరి 24 ప్రభాతవార్తః



స్థానిక కోర్టు ఆవరణంలో పోలీసు అధికారులతో, న్యాయవాధులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ మార్చి 9న జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను ప్రతి ఒక్కరు సహకరించాలని, కక్షిదారులకు తమ వంతు న్యాయం అందించాలని తెలియజేశారు. కక్షిదారులు ఎన్నో సంవత్సరాల నుంచి పెండింగ్‌లో ఉన్న కేసులకు ఇది ఉత్తమమైన మార్గమని దీని ద్వారా రాజీ కుదుర్చుకుంటే త్వరితగతిన ఇద్దరు న్యాయం పొందగలరన్నారు. మోటార్ వాహన కేసులు , సివిల్ కేసులు, క్రిమినల్ కేసులు, బ్యాంకు కేసులు కుటుంబ తగాదాల కేసులు అన్ని ఈజాతీయ లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవచ్చునని జడ్జిగారు తెలియజేశారు. పోలీసు అధికారులు తమ తమ స్టేషన్స్ నుంచి క్రిమినల్ కాంపౌండ్ కేసులను త్వరితగతిన పరిష్కార దిశగా తీసుకుని మార్చి 9వ తేదీన కక్షిదారులకి న్యాయం అందించాలని తెలియజేశారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి సాకే జ్యోతి, పీలేరు, సదుం, రొంపిచెర్ల, ఎస్సైలు పీలేరు, ఎక్సైజ్ సీఐ, పులిచెర్ల, చంద్రగిరి, భాకరాపేట, యర్రావారిపాళెం, కేవీ.పల్లె ఎస్సైలు కోర్టు కానిస్టేబుల్స్ న్యాయవాధులు సంఘం అధ్యక్షులు ఎస్ఎండీ అన్సారీ, ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

## తెదేపా నేడు విడుదల చేసిన అభ్యర్థుల లిస్టులో నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి

పీలేరు, ఫిబ్రవరి 24 ప్రభాతవార్తః



తెలుగుదేశం పార్టీ నేడు విడుదల చేసిన అభ్యర్థుల లిస్టులో మొదటి లిస్టులోనే శ్రీనల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి పీలేరు నియోజకవర్గం పేరు ఊహించిందే అయిన జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రకటించడం వల్ల తెదేపా పీలేరు మండల కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ మరింత కషితో కిశోర్‌కుమార్‌రెడ్డిని గెలిపించడానికి ముందగుడు వేస్తానని తెదేపా కార్యకర్తలు తెలిపారు. మండల తెదేపా అధ్యక్షులు వారణాసి శ్రీకాంత్‌రెడ్డి, రాజంపేట తెదేపా అధికార ప్రతినిధి కోటపల్లె బాబురెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యులు రెడ్డిబాషా, పీలేరు పట్టణ అధ్యక్షులు కంచి సురేష్, మీడియా ప్రతినిధి పోలిశెట్టి సురేంద్ర, రాష్ట్ర బీసీ నాయకులు పురం రామమూర్తి, మైనారిటీ నాయకులు నల్లారి రియాజ్, ఖాదర్, చాంద్‌బాషా, రహంతుల్లా, లక్ష్మీకర, రెడ్డి ముని హర్షం వ్యక్తం చేశారు.

## సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం

పీలేరు, ఫిబ్రవరి 24 ప్రభాతవార్తః



సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం పీలేరు– సదుం రోడ్డు నందు వెలసిన శ్రీశ్రీశ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో మాఘమాస పౌర్ణమి సందర్భంగా వ్రతం నిర్వహించారు. ఈకార్యక్రమంలో గణపతి పూజతో మొదలై నవగ్రహ పూజ, అష్టదిక్పాలక పూజ, పంచపాలక పూజ, పంచామతాభిషేకంతో శాస్త్రోక్తంగా ముగిసినవి. ఆలయ ప్రధాన అర్చకులు రాజుస్వామి ఆధ్వర్యంలో పౌరోహితులు సూత్రం కిరణ్ కుమార్ శర్మచే సామూహిక శ్రీ సత్యనారాయణస్వామి వ్రతం అత్యంత వైభవంగా నిర్వహించారు. తదుపరి స్వామివారి తీర్థ ప్రసాదాల వితరణ, ముత్తైదు మహిళలకు పసుపు, కుంకుమ తాంబూలాదులు అందజేశారు. ఈకార్యక్రమంలో ముద్దుకష్ణయ్య, హరినాథరెడ్డి, ప్రతాపరెడ్డి, జయరామిరెడ్డి శ్రీనివాసులు, స్వరూప్‌రెడ్డి, కాశీనాథ్ భవాని , లలితాకిరణ్, స్వరూప్‌రెడ్డి, నీరజ పాల్గొన్నారు.

## బాధితులను పరామర్శించిన కిశోర్‌కుమార్‌రెడ్డి



కలికిరి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:

కలికిరి–కలకడ రోడ్డు మార్గంలో మర్రికుంటపల్లె బస్టాండు వద్ద శనివారం ఉదయం 5 గంటల సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన బాధితులను శనివారం పద్మావతి ప్రైవేటు ఆసుపత్రిలో బాధితులను పరామర్శించారు. మర్రికుంటపల్లె పంచాయతీకి చెందిన పలువురు మహిళలు కూలీ పనుల నిమిత్తం ఆటోలో బయలు దేరారు. మర్రికుంటపల్లె బస్టాండు మలుపు వద్ద ఆటో అదుపు తప్పి బోల్తా పడింది. దీంతో పలువురికి రక్తగాయాలయ్యాయి. వారిని స్థానికులు హుటాహుటిన కలికిరిలోని పద్మావతి ఆసుపత్రికి, మరికొందరిని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. బాధితులు నల్లారి కుటుంబానికి ముఖ్య అనుచరులు. రోడ్డు ప్రమాదం జరిగిందన్న సమాచారం తెలుసుకున్న కిశోర్‌కుమార్‌రెడ్డి హుటాహుటిన బయలుదేరి ఆసుపత్రి వద్దకు వచ్చి బాధితులను పరామర్శించారు. బాధితులకు వైద్యం చేస్తున్న వైద్యులను ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. అనంతరం బాధితులతో మాట్లాడుతూ అధైర్యపడొద్దని అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మర్రికుంటపల్లె పంచాయతీ సర్పంచ్ ఎ.రెడ్డిరామ్, తెదేపా నాయకులు చిన్నరెడ్డయ్య, వెంకటపతి, కలికిరి మండలం తెలుగు యువత అధ్యక్షులు శ్రీనివాసులు, టీడీపీ యువ నాయకులు చెన్నబసవ, మహేష్, రెడ్డయ్య, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగనన్న పాలనలో సంక్షేమ విప్లవం

– గాలివీడు మండల వాలంటీర్లకు పురస్కార ప్రదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

గాలివీడు, ఫిబ్రవరి 24(ప్రభాతవార్త):



జగనన్న పాలనలో సంక్షేమ విప్లవం కొనసాగుతోందని వైఎస్ఆర్‌సీపీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శనివారం జరిగిన గాలివీడు మండలంలోని 272 మంది వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో భాగంగా వాలంటీర్లకు పురస్కార ప్రదాన కార్యక్రమంలో మండల కన్వీనర్ యదుభూషణ్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల చెంతకే పాలనను సీఎం జగన్ అందిస్తున్నారన్నారు. 2 వేల జనాభా దాటిన ప్రతి గ్రామానికి సచివాలయాన్ని తీసుకొచ్చి పరిపాలనను సరళీకరించిన ఘనత తమ ప్రభుత్వానిదేనన్నారు. ప్రతి గ్రామంలో గ్రామ సచివాలయం, వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్రం, విలేజ్ హెల్త్ క్లినిక్‌ల నూతన భవనాలు నాడు నేడుతో ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రుల అభివృద్ధి పనుల కళ్లకు కట్టినట్లుగా కనపడుతున్నాయన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చిన ఘనత వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు. రూ.2.55 లక్షల కోట్ల నిధులను వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు అందించడం జరిగిందని, ఒక రాయచోటి నియోజకవర్గంలోనే సంక్షేమ పథకాల ద్వారా రూ.2 వేల కోట్ల నిధులు ప్రజలకు నేరుగా అందడం ఒక చరిత్ర అన్నారు.

**చంద్రబాబు ఆరు గ్యారంటీ పథకాలపై స్పష్టత లేదుః** జగన్ తన పాలనలో ఏడాదికి పెన్షన్లకు రూ.24 వేల కోట్లు, ఉచిత విద్యుత్ రూ.11 వేల కోట్లు, ఆరోగ్య శ్రీ, 108, 104 పథకాల నిర్వహణకు రూ.440 కోట్లు, సబ్సిడీ రేషన్ బియ్యంనకు రూ.4600 కోట్లు, ఫీజురీయింబర్స్‌మెంట్‌కు రూ.2800 కోట్లు, సంపూర్ణ పోషణ, గోరుముద్ద లాంటి 8 పథకాలకు ఏటా రూ.53 వేల కోట్లు ఖర్చు చేస్తున్నారన్నారు. 2014లో మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ఇపుడు భవిష్యత్‌కు గ్యారంటీ అంటూ ఆరు గ్యారంటీ పథకాలు తెస్తామని మోసపూరిత హామీలతో ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. ఈ ప్రభుత్వంలో మేలు జరిగి ఉంటేనే మద్దతుగా నిలవాలన్నా వ్యక్తి సీఎం జగన్ అని శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. ప్రజల ఆశీస్సులతో జగన్ సింహంలా ఒంటరిగానే పోటీ చేస్తున్నారన్నారు. వాలంటీర్లకు అభినందనలు, వందనాలు తెలియజేస్తూ జై జగన్.. జయహో వాలంటీర్ అని శ్రీకాంత్‌రెడ్డి నినదించారు. మండలంలోని వాలంటీర్లు అందరినీ పేరు పేరునా పలుకరిస్తూ పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు వేదమూర్తిరెడ్డి, మండల కన్వీనర్ యదుభూషణ్‌రెడ్డి, ఎస్‌కె ఖాదర్‌మొహిద్దీన్, వైస్ ఎంపీపీ శ్రీనివాసులు, గుమ్మా అమరనాథరెడ్డి, సర్పంచులు దీప్తి, ఉమాపతిరెడ్డి, కేశవరెడ్డి, జిల్లా బీసీ సెల్ కార్యదర్శి పరశురామ్, సచివాలయ కన్వీనర్లు వెంకటాద్రి, బ్రహ్మానందరెడ్డి, సుబ్బారెడ్డి, నిజాముద్దీన్, నాయకులు మధుసూధన్‌రెడ్డి, నరసారెడ్డి, నాగభూషణ్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ రాజంపేట వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

రాజంపేటఫిబ్రవరి 24 ప్రభాతవార్తః



నేడు రాజంపేటలోని పాత బస్టాండ్ కూడలి నందు లయన్స్ క్లబ్ ఆఫ్ రాజంపేట వారి ఆధ్వర్యంలలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం సీనియర్ లయన్ నాశరుద్దీన్ తల్లి ఎస్ మహబూబ్ జాన్ జ్ఞాపకార్థం అన్నదానం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ పోతుగుంట రమేష్‌నాయుడు మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడంలో లయన్స్ క్లబ్ ఎప్పుడు ముందుంటుందని అన్నారు రాజంపేట చుట్టుపక్కల ప్రజలకు ఏ ఆపద వచ్చిన లయన్స్ క్లబ్ సభ్యులు ఎప్పుడు సేవ చేయడానికి ముందు ఉంటారని ఈ సందర్భంగా వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు పెనిగలుపాటి చంద్ర నాయుడు క్లబ్ సభ్యులు ఎం రామకృష్ణ నాయుడు షేక్ అబ్దుల్లా ఏ వెంకటసుబ్బయ్య నాయుడు క్లబ్ కార్యదర్శి నరసింహరాజు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ టికెట్ పుట్టాకే..

దువ్వూరు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:



తెదేపా, జనసేన ఉమ్మడి అభ్యర్థిగా మైదుకూరు నియోజకవర్గానికి పుట్టా సుధాకర్ యాదవ్‌నకు అధిష్టానం ప్రకటించడంతో తెదేపా కార్యాలయం వద్ద టీడీపీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా టీడీపీ మండల కన్వీనర్ బోరెడ్డి వెంకరమణారెడ్డి మాట్లాడుతూ పఉట్టాకు తుది జాబితాలో టికెట్ ప్రకటించారని ఆయన గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పని చేస్తామన్నారు. తెదేపా ప్రకటించిన ఎన్నికల ప్రణాళికలను ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో హుసేన్ సాహెబ్, రాంబాబు, సంజీవరెడ్డి, తాహర్ హుసేన్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అధిష్టానం ఆదేశిస్తే జగన్‌పై పోటీకి సిద్ధం

– ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధ్రువకుమార్‌రెడ్డి

వేంపల్లె, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త ః



కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశిస్తే రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో పులివెందుల నియోజకవర్గం నుండి జగన్‌మోహన్‌రెడ్డిపై పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఏఐసీసీ సభ్యుడు, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మూలంరెడ్డి ధ్రువకుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం విజయవాడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పులివెందుల అసెంబ్లీ స్థానానికి పోటీ చేసేదుకు దరఖాస్తును ధ్రువకుమార్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీసీసీ మీడియా ఛైర్మన్ తులసిరెడ్డి ఆశీస్సులతో పీసీసీ అధ్యక్షురాలు షర్మిళ సమకారతో తాను పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానన్నారు.

## జగనన్న పక్కా ఇళ్ల నిర్మాణం శరవేగంగా పూర్తి చేయండి

తంబళ్లపల్లె, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలంలో జరుగుతున్న జగనన్న పక్కా ఇళ్ల నిర్మాణం శరవేగంగా పూర్తి చేయడానికి హౌసింగ్ అధికారులు చొరవ చూపాలని జిల్లా హౌసింగ్ పీడీ సాంబశివయ్య ఆదేశించారు. శనివారం హౌసింగ్ డివిజనల్ కార్యాలయంలో హౌసింగ్ అధికారులతో ఆయన సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా మండలంలో జరుగుతున్న పక్కా ఇళ్ల నిర్మాణంపై పంచాయతీల వారీగా విచారణ చేశారు. త్వరితగతిన లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణం పూర్తి చేసేలా చైతన్యపరచాలని సూచించారు. ఈ సమీక్షలో డీఈవో అనిల్‌కుమార్‌రెడ్డి, సబ్ డీఈవో వాహిద్ బాషా, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింల పక్షపాతి సీఎం జగన్

– హజ్ కమిటి డైరెక్టరు మునీర్

వేంపల్లె, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త ః



ముస్లింల నిజమైన పక్షపాతి ఏపీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని హజ్ కమిటి డైరెక్టరు మునీర్ అన్నారు. శనివారం వేంపల్లెలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్రంలోని ముస్లింల అభ్యున్నతికి సీఎం జగన్ కృషి చేస్తున్నారన్నారు. అలాగే రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఇప్పటికే వైఎస్ఆర్‌సీపీ నుండి ఆరు మంది ముస్లింలను ఎమ్మెల్యే అభ్యర్థులుగా ప్రకటించడం హర్షణీయమన్నారు. టీడీపీ 94 స్థానాలకు గాను కేవలం 1 స్థానాన్ని మాత్రమే ముస్లింలకు కేటాయించడం గర్హనీయమన్నారు. దీంతో ఏ పార్టీ ముస్లింలకు తోడుగా, అండగా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. దివంగత నేత వైఎస్ఆర్ ముస్లింల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఆయన తనయుడు సీఎం జగన్ కూడా ముస్లింల అభివృద్ధికి తోడ్పాడు అందించినట్లు తెలిపారు. ఉన్నత విద్య అభ్యసించేందుకు వేంపల్లెలో ఉర్దూ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేశారన్నారు.

## జడ్జీ భవనాన్ని ప్రారంభించిన జిల్లా జడ్జీ

తంబళ్లపల్లె, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె జూనియర్ సివిల్ కోర్టులో సుమారు రూ.కోటితో నిర్మించిన జడ్జీ భవనాన్ని శనివారం జిల్లా జడ్జీ బీమారావు లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోర్టు పరిధిలోని సుదీర్ఘంగా పెండింగ్‌లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించాలని సూచించారు. తొలుత జిల్లా జడ్జీ భీమారావును స్థానిక జడ్జీ ఉమర్ ఫరూక్ స్వాగతం పలికారు.కార్యక్రమంలో అడిషనల్ జడ్జీ ప్రవీణ్‌కుమార్, మదనపల్లి జూనియర్ సివిల్ జడ్జీ ఆసీఫా సుల్తానా, డిప్యూటీ లీగల్ సెల్ సెక్రటరీ కరుణకుమార్, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నాగమల్లిరెడ్డి, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నోడల్ అధికారులు పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలి

రాయచోటి, ఫిబ్రవరి 24, ప్రభాత వార్త :




పోస్టల్ బ్యాలెట్ పేపర్లపై అసెంబ్లీ స్థాయి నోడల్ అధికారులు పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని నోడల్ అధికారులు వెంకటేశ్వర్‌రెడ్డి, ధనలక్ష్మి, రవి ప్రసాద్, జయరాముడు పేర్కొన్నారు. శనివారం స్థానిక రాయచోటి కలెక్టరేట్ లోని స్పందన హాల్ నందు బ్యాలెట్ పేపర్లు, పోస్టల్ బ్యాలెట్ పేపర్లు, ఈటిపిబిఎస్‌లపై అసెంబ్లీ స్థాయి నోడల్ అధికారులకు ఎన్నికల శిక్షణ తరగతుల అధికారి వెంకటేశ్వర్‌రెడ్డి, డిపిఓ ధనలక్ష్మి, పోస్టల్ బ్యాలెట్ల నోడల్ అధికారి రవిప్రసాద్‌లు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా రవిప్రసాద్ మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్‌లను అత్యంత గోప్యతగా నిర్వహించాలని పేర్కొన్నారు. 80 సంవత్సరాల వయసు దాటిన ఓటర్లకు మొబైల్ పోస్టల్ బాక్సులు నిర్వహించాలన్నారు. ఈటిపిబిఎస్‌పై మాట్లాడుతూ ఈ బ్యాలెట్ పేపర్లు సాయుధ దళాలకు ఉపయోగకరంగా ఉంటాయన్నారు.

## ఓటర్ల జాబితా తప్పులపై వెంటనే చర్యలు చేపట్టాలి

చిట్వేలి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:



మండల పరిధిలోని అన్ని గ్రామాలోన్ల ఓటర్ల జాబితాలోని తప్పులపై వెంటనే చర్యలు తీసుకోవాలని తహసీల్దారు జ్ఞానేశ్వరిని మండల టీడీపీ బాధ్యులు కేకే చౌదరి కోరారు. శనివారం రెవెన్యూ కార్యాలయంలో ఎమ్మార్వోని కలిసి మండల ప్రజలకు పార్టీలకతీతంగా నిష్పక్షపాత ధోరణితో సేవలు అందించాలని కోరారు.కార్యక్రమంలో ఏదోటి రాజశేఖర్, న్యాయవాది బాలాజీ, అనంతయ్య యాదవ్, బాలకృష్ణ యాదవ్, గుండాలయ్య యాదవ్, కరీం బాషా, షబ్బీర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పెంచలయ్య, నవీన్ చౌదరి, మండల టీడీపీ ఉప బాధ్యులు వెంకటేష్ రాజు, పెంచల్‌రెడ్డి, వెంకటేష్ నాయుడు, సుబ్రమణ్యం యాదవ్ పాల్గొన్నారు.

# చంద్రబాబును సీఎం చేయడమే ధ్యేయం

– సైనికుల్లా పోరాడదాం – తంబళ్లపల్లె టీడీపీ అభ్యర్థి దాసిరిపల్లి జయచంద్రారెడ్డి

బి.కొత్తకోట, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె తెదేపా అభ్యర్థిత్వాన్ని నాపై నమ్మకంతో టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఇచ్చారని ఆయన నమ్మకాన్ని వమ్ము చేయక తంబళ్లపల్లె నియోజకవర్గంలో చంద్రబాబు స్ఫూర్తితో ఘన విజయం సాధించి భవిష్యత్తులో అన్ని రంగాల్లో తంబళ్లపల్లె తలరాతను మారుస్తానని దాసిరిపల్లి జయచంద్రారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శనివారం మండలంలోని టీడీపీ కార్యాలయంలో జయచంద్రారెడ్డిని అభినందించడానికి నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి వేలాదిగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్దఎత్తున తరలిరావడంతో ఐదు కి.మీ మేర జనసంద్రమై పసుపు మయంగా మారింది. పలు మండలాల నుంచి వందలాది వాహనాలలో టీడీపీ శ్రేణులు కదలిరావడంతో రహదారులు స్తంభించిపోయాయి. కార్యకర్తలు చంద్రబాబు నాయకత్వం వర్ధిల్లాలి, జయహో జయచంద్రారెడ్డి నినాదాలతో ఆ ప్రాంతం మారుమోగింది.

**చంద్రబాబు నాయుడికి రుణపడి ఉంటా...**

తంబళ్లపల్లె నియోజకవర్గ బాధ్యతలు చంద్రబాబు నాకు అప్పజెప్పడం చారిత్రాత్మకమని ఆయన ఆదేశాలు తూచా తప్పక పాటిస్తానని నియోజకవర్గంలో తెదేపా జెండా రెపరెపలాడేంత వరకు అహర్నిశలు కృషి చేస్తానని ఆయనను ముఖ్యమంత్రిగా చూసేంత వరకు విశ్రమించేది లేదని జయచంద్రారెడ్డి భావోద్వేగతంతో చెప్పారు. తంబళ్లపల్లె నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు నన్ను మీలో ఒక్కడిగా మీ బిడ్డగా ఆశీర్వదించాలని కోరారు. తంబళ్లపల్లె నియోజకవర్గాన్ని మన ప్రభుత్వం వచ్చిన వెంటనే రైతుల పంట కష్టాలను కడతేర్చి ప్రతి రైతు సస్యశ్యామలంగా గడపడానికి కృషి చేస్తానని తెలిపారు. నేటి నుంచే తెదేపా విజయానికి సమర శంఖారావం పూరిస్తానని కార్యకర్తలు, నాయకులకు పిలుపునిచ్చారు. చంద్రబాబును సీఎం చేయడమే ధ్యేయంగా ముందుకు వెళ్దామని సైనికుల్లా పోరాడి గెలుపు కోసం కృషి చేయాలని కోరారు.

# ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

దువ్వూరు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:



గతంలో ఎమ్మెల్యేగా పోటీ చేసిన సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చామని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని జిల్లెళ్ల నుంచి భాకరాపురం తారు రోడ్డు నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన గడప గడపకు కార్యక్రమంలో ఈ రెండు గ్రామాల ప్రజలు తారురోడ్డు గుంతలుగా ఉందని ఈ రోడ్డును బాగు చేయించాలని కోరారరన్నారు. అప్పట్లో హామీ ఇచ్చానని ఆ హామీ మేరకు రూ.35లక్షలతో తారురోడ్డు నిర్మాణం చేపట్టామన్నారు. వారం రోజుల్లో రోడ్డు పనులు పూర్తవుతాయని తిరిగి రోడ్డును ప్రారంభిస్తానన్నారు. సంక్షేమ పథకాల అమలులో జగన్ ప్రభుత్వం ముందుందన్నారు. సీఎం జగన్‌ను తిరిగి సీఎంగా గెలిపించుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, రోడ్లు, భవనాల శాఖ ఈఈ నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ లక్ష్మిరెడ్డి, చిన్నయ్య రెడ్డి, వీవీ స్వామి, తదితరులుపాల్గొన్నారు.

# వైఎస్ఆర్ ఆసరాతో మహిళలకు ఆర్థిక పరిపుష్టి

వైపాకా నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్

మదనపల్లె, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :



వైఎస్ఆర్ ఆసరాతో మహిళలకు ఆర్థికంగా పరిపుష్టి కలుగుతుందని వైకాపా నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్ తెలిపారు. రూరల్ మండలంలోని డ్వాక్రా మహిళలకు పట్టణంలోని జిల్లా పరిషత్ స్కూల్ మైదానంలో నాల్గవ విడత వైఎస్ఆర్ ఆసరా చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతోనే ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గత నాలుగు విడతలుగా వైఎస్ఆర్ ఆసరా పథకం పేరుతో చెక్కులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రతి మహిళా ఆర్థికంగా అభివృద్ధి చెందినపుడే సమాజం యదావిధిగా అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రభుత్వ పథకాలను మహిళలు అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా వైకాపా ప్రభుత్వం నిరుపేదల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. అనంతరం వాలంటీర్లకు సన్మాన కార్యక్రమం నిర్వహించి వారు చేస్తున్న సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నరేష్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర ఖనిజ సంపద చైర్‌పర్సన్ షమీం అస్లాం, జడ్పిటిసి ఉదయకుమార్, ఎంపిపి వెలుగు రెడ్డమ్మ చంద్రా, ఎండిఓ భానుప్రసాద్,సర్పంచ్‌లు,ఆర్‌బికె ఛైర్మెన్‌లు,ఎంపిటిసిలు,నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి

– డాక్టర్ ఎం. సుధాకర్‌రెడ్డి



రాయచోటి, ఫిబ్రవరి 24, ప్రభాత వార్త :1,2

ప్రస్తుత సమాజంలో విద్యార్థులందరూ లక్ష్యాన్ని నిర్దేశించికుని ఉన్నతంగా ఎదగాలని శ్రీసాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్‌రెడ్డి కోరారు. రాయచోటి శ్రీసాయి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం పాలిటెక్నిక్ (డిప్లమో) విద్యార్థినీ, విద్యార్థుల కోసం నేషనల్ లెవల్ టెక్నికల్ ఫెస్ట్ సాయి సృజన (2కె24 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఓబుల్‌రెడ్డి, శ్రీసాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్‌రెడ్డి వివిధ విభాగాల అధిపతులు, విద్యార్థినీ, విద్యార్థులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఓబుల్‌రెడ్డి మాట్లాడుతూ పాలిటెక్నిక్ విద్యార్థుల కోసం వరుసగా మూడుసార్లు టెక్నికల్ ఫెస్ట్ నిర్వహించిన ఘనత శ్రీసాయి కళాశాలకే దక్కుతుందని వ్యక్తం చేస్తూ ఇలాంటి కార్యక్రమాల ద్వారా కమ్యూనికేషన్ స్కిల్స్, టెక్నికల్ స్కిల్స్‌ను పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థినీ, విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని అంకితభావంతో క్రమశిక్షణతో ఉన్నత స్థానాలను అధిరోహించాలని సూచించారు. డాక్టర్ ఎం. సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ టెక్నికల్ ఫెస్టుకు ఉమ్మడి కడప, సుమారు 80 మంది విద్యార్థినీ, విద్యార్థులు హాజరైయ్యారని తెలియజేశారు. ఈ టెక్నికల్ ఫెస్ట్ నందు మ్యాథ్స్‌మెటిక్స్, కెమిస్ట్రీ, ఫిజిక్స్, ఇంగ్లీష్, ఎలక్ట్రానిక్, ఎలక్ట్రికల్, మెకానికల్, సివిల్ విభాగాల నుండి వివిధ అంశాలపై పరిశోధన పత్రాలను సమర్పించారని, టెక్నికల్ నాన్ టెక్నికల్ అంశాలను ఒకేచోట ప్రదర్శించి చర్చించడం వలన తక్కువ సమయంలో అనేక అంశాలపై అవగాహన పెంపొందించుకొని ఆత్మనూన్యత భావం తొలగించుకొని భాప్రకటన స్వేచ్ఛ, కమ్యూనికేషన్ స్కిల్స్‌ను పెంచుకొని బృంద చర్చల ద్వారా ఉద్యోగ ఉపాధి, ఉన్నత చదువుల కోసం అవకాశాలను మెరుగుచుకోవడం కలుగుతుందని తెలియజేశారు. వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జ్ఞాపికలను, ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. బాలాజీ, పాలిటెక్నిక్ విభాగపు ఇన్‌చార్జి వి. ప్రతాప్ రావు, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా శ్రీ సీతారాముల,శివపార్వతుల కళ్యాణం

బద్వేలు రూరల్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :



బద్వేల్ పట్టణంలోని పోరుమామిళ్ళ రోడ్డు దిగువ బ్రాహ్మణ వీధికి చెందిన శ్రీ కాశీ విశ్వనాథ స్వామి, శ్రీ సీతా లక్ష్మణ హనుమత్ సమేత కోదండ రామస్వామి, అభయ ఆంజనేయస్వామి, ఆలయ తొమ్మిదవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం సీతారాముల,శివపార్వతుల కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం ప్రాత:కాల పూజ,ఆంజనేయస్వామి వారికి విశేష అభిషేకములు,లక్ష్మీ గణపతి హోమం,రుద్ర హోమం,లక్ష్మీ నారాయణ హోమం,పూర్ణాహుతి కార్యక్రమాలను వేద పండితుల మంత్రోచ్ఛారణ మధ్య నిర్వహించారు.అనంతరం ఏకకాలంలో శ్రీ సీతరామ,శివపార్వతుల కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని కనుల పండుగగా ప్రత్యేక బ్యాండ్ మేళా తాళాల మధ్య వైభవంగా నిర్వహించడం జరిగింది,కళ్యాణం అనంతరం అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు.అలాగే కోలాటం,పూలంగి సేవ,ఏకాంత సేవ కార్యక్రమాలు నిర్వహించారు.పై కార్యక్రమాలను తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మారుతి సేవా సమితి ట్రస్ట్ ఆవుల శ్రీనివాస రావు,బ్రహ్మశ్రీ కనమల్ల సత్యనారాయణ శర్మ,రమేష్ బాబు(చిట్టి) అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# శేష వాహనంపై శ్రీరంగనాథుడు

పులివెందుల రూరల్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త ః



పులివెందులలో శ్రీరంగనాథస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడవరోజు శనివారం శేష వాహనంపై శ్రీరంగనాథుడు భక్తులకు దర్శనమిచ్చారు. మధ్యరంగమైన పులవెందులలో శ్రీరంగనాథుని బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ప్రధాన అర్చకులు రాజేష్‌శర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి ఛైర్మన్ చింతకుంట సుధీకర్‌రెడ్డి, పాలక మండలి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రశాంత వాతావరణంలో జరగాలి

– సంఘవిద్రోహుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

రాయచోటి, ఫిబ్రవరి 24, ప్రభాత వార్త :



ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా అందరూ టీం వర్క్‌గా పని చేయాలని, భద్రత పరంగా గట్టి చర్యలు చేపట్టాలని, కర్నూలు రేంజ్ డిఐజి సిహెచ్ విజయ పోలీసు అధికారులను ఆదేశించారు. అన్నమయ్య జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ముందుగా పోలీసు గార్డు సిబ్బంది డిఐజికి గౌరవ వందనం చేశారు. జిల్లా పోలీసు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన కర్నూలు రేంజ్ డిఐజి, జిల్లా ఎస్పీ మొదటగా కర్నూలు రేంజ్ డిఐజి సిహెచ్ విజయరావు, అన్నమయ్య జిల్లా ఎస్పీ బి. క్రిష్ణారావు, కలిసి జిల్లా పోలీసు కార్యాలయం(డిపిఓ)లోని తనిఖీలలో భాగంగా డిపిఓలోని అన్ని విభాగాల పని తీరు గురించి డిఐజి సమీక్షించి అడిగి తెలుసుకున్నారు. డిసిఆర్‌బి విభాగంలో మహిళలపై జరిగే నేరాలు, ఎస్సీ, ఎస్టీ నేరాలు, ఇతర ముఖ్యమైన రికార్డుల డేటాను పరిశీలించారు. ఎఆర్ విభాగంలో డిపాజిట్ చేసిన ఆయుధాల డేటా, మోటార్ ట్రాన్స్ పోర్టు స్పెషల్ పార్టీ పిఎస్‌ఓలు మొబులేషన్ బి డీ టీం, పరేడ్ నిర్వహణ గురించి అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోని సబ్ డివిజన్ డిఎస్పీలు, సిఐలు, ఎస్‌ఐలతో కర్నూలు రేంజ్ డిఐజి, జిల్లా ఎస్పీ సమీక్షా సమావేశం నిర్వహించి పోలీసు అధికారులతో మాట్లాడారు. మద్యం, డబ్బు బార్డర్ చెక్ పోస్టుల వద్ద అక్రమ రవాణా జరగకుండా పకడ్బందీ తనిఖీలు చేపట్టాలన్నారు. ప్రాపర్టీ నేరాల రికవరీ, రోడ్డు ప్రమాదాలు, రాత్రి గస్తీ, సెక్టార్ మొబైల్స్, నాన్ బెయిలబుల్ వారెంట్స్, మర్డర్ కేసుల ముద్దాయిల అరెస్టు, పెండింగ్‌ల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయుధాల లైసెన్స్‌ల డిపాజిట్లు, రౌడీ షీటర్స్, ట్రబుల్ మాంగర్స్, సమస్యాత్మక గ్రామాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎన్నికలు సమీపిస్తున్నందున జిల్లాలోని పోలింగ్ లేకేషన్స్, సిసి కెమెరాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఎన్నికలలో పకడ్బందీగా విధులు నిర్వహించాలని సూచించారు. అందరూ టీం వర్క్‌గా పని చేసి ఎన్నికలను ప్రశాంతంగా, శాంతీయుత వాతావరణంలో జరిగే విధంగా చూడాలని, ఏదైనా సంఘటన జరిగినప్పుడు వెంటనే స్పందించాలి, ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లా ఎస్పీ కృష్ణారావు మాట్లాడుతూ డిఐజి ఆదేశాల మేరకు ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని, జిల్లాలో భారీ నేరాలతో పాటు రోడ్డు ప్రమాదాల సంఖ్య బాగా తగ్గించామన్నారు. ఎక్కడ చిన్న సంఘటన జరిగినా టెలికాన్ఫరెన్స్‌లో వెంటనే అప్రమత్తం చేస్తామని డిఐజి దృష్టికి తీసుకొచ్చారు.కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ డాక్టర్ విబి రాజ్ కమల్, డిఎస్పీలు, సిఐలు, ఎస్‌ఐలు పాల్గొన్నారు.

# ఫిర్యాదులను పరిశీలించి త్వరితగతిన చర్యలు తీసుకోవాలి

– జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్

రాయచోటి, ఫిబ్రవరి 24, ప్రభాత వార్త :



రాజకీయ పార్టీలు ఇచ్చిన ఫిర్యాదులను పరిశీలించి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ పేర్కొన్నారు. శనివారం మధ్యాహ్నం సాధారణ ఎన్నికలు 2024 ఓటర్ల జాబితా, సున్నితమైన పోలింగ్ కేంద్రాలు, తదితర అంశాలపై వివిధ రాజకీయ పార్టీలతో సమీక్ష సమావేశాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ రాజకీయ పార్టీలు పోలింగ్ కేంద్రాలపై ఓటర్ల జాబితాలో ఎన్నికలకు సంబంధించిన ఇతర ఏ అంశా లపై, ఏవైనా ఫిర్యాదులు చేస్తే వాటిని త్వరితగతిన పరిశీలించి పరిష్కరించాల న్నారు. జిల్లా స్థాయిలో ఎన్నికలకు సంబంధించిన నోడల్ అధికారులకు శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామన్నారు. మండల స్థాయిలో కూడా శిక్షణ తరగతుల ను నిర్వహిస్తామని తెలిపారు. కౌంటింగ్ హాల్స్‌పై వచ్చే వారంలో సమీక్ష నిర్వహి స్తామన్నారు. ఈ సమీక్ష సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, డిఆర్‌ఓ సత్యనారాయణ, ఆర్‌ఓలు, ఈఆర్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.

# పోరాటానికి సిద్ధం



రాయచోటి, ఫిబ్రవరి 24, ప్రభాత వార్త :

రాయచోటి నియోజకవర్గ ప్రజల ఆదరణ అభిమానం కోరిక మేరకు తెలుగుదేశం పార్టీ అధిష్టానం తన నాయకత్వాన్ని గుర్తించి బలపరిచి తెలుగుదేశం అభ్యర్థిగా టికెట్ కేటాయించడం అభినందనీయం. నియోజకవర్గంలోని తెలుగుదేశం కార్యకర్తను, నాయకులను కలుపుకొని పోయి గెలుపు బావుట ఎగరవేస్తాము. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చేందుకు ప్రతి కార్యకర్త కృషి చేద్దామని మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు, రాష్ట్ర అధ్యక్షుడు అచ్చంనాయుడులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి గడప తొక్కి ప్రజలతో మమేకమై పార్టీని గెలిపిస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో ఇన్ని రోజులు ఒక లెక్క ఇప్పటి నుంచి ఇంకొక లెక్కగా తెలుగుదేశం పార్టీని ముందుకు తీసుకెళ్తామన్నారు. రాయచోటి నియోజకవర్గం కొంత మంది కభందాస్తాలలో ఉండేదని, వాటిని బద్దలు కొట్టి నిజమైన ప్రజాస్వామ్యం, స్వేచ్ఛాయుతంగా ఉండే విధంగా కలిసికట్టుగా పని చేసి కృషి చేస్తానని, తన తండ్రి మండిపల్లి నాగిరెడ్డి సోదరుడు నారాయణరెడ్డి ఆశయ సాధన కోసం తనకు మంచి అవకాశం వచ్చిందని, ఈ అవకాశాన్ని అందిపుచ్చుకొని ప్రతి ఒక్కరికి ముందుండి మన ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానన్నారు. నాపై నమ్మకంతో నన్ను బలపరిచి అందరి సహాయ సహకారాలు అందివ్వాలన్నారు. రాయచోటిలో తెలుగుదేశం పార్టీ రాయచోటిలో గెలవవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

# గ్రామాల అభివృద్ధే జగనన్న లక్ష్యం

ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, జెడ్పీ మాజీ వైస్‌ఛైర్మన్ దేవనాథరెడ్డి



చిన్నమండెం, ఫిబ్రవరి 24(ప్రభాతవార్త):

గ్రామాల అభివృద్ధే జగనన్న లక్ష్యమని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శనివారం చిన్నమండెం మండలంలోని దిగువగొట్టివీడు గ్రామంలో గ్రామ సచివాలయం, వైఎస్ఆర్ రైతు భరోసా, విలేజ్ హెల్త్ క్లినిక్ నూతన భవనాల ప్రారంభ కార్యక్రమాలలో జెడ్పీ మాజీ వైస్‌ఛైర్మన్ దేవనాథరెడ్డి, సర్పంచ్ రాజమ్మ, వెంకటరమణ, ఎంపీటీసీ శ్రీదేవి, నరసయ్యస్వామిలతో కలిసి శ్రీకాంత్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామ సచివాలయాలు రాష్ట్రాభివృద్ధికి ప్రమాణీకాలుగా నిలిచాయన్నారు. సీఎం జగన్ పాలన దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన గ్రామసచివాలయ, వాలంటీర్ వ్యవస్థ ప్రజల ముంగిటకే పారదర్శకంగా సేవలు అందిసోత ఒదన్నారు. మన రాష్ట్రంలో అమలవుతున్న సచివాలయ వ్యవస్థ ఇతర రాష్ట్రాలకు, దేశాలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. రైతులకు విజ్ఞాన కేంద్రాలుగా రైతు భరోసా కేంద్రాలు నిలుస్తున్నాయన్నారు. జెడ్పీ మాజీ వైస్‌ఛైర్మన్ దేవనాథరెడ్డి మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు పెద్దపీట వేస్తోందన్నారు. అనంతరం దిగువగొట్టివీడు గ్రామ సమస్యలపై శ్రీకాంత్‌రెడ్డి, దేవనాథరెడ్డిలు ఆరా తీశారు. పక్కా గృహాలు, తాగునీరు, రహదారుల నిర్మాణం తదితర అంశాలపై చర్చించారు.కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి, సర్పంచ్ ముసల్‌రెడ్డి, హేమనాథరెడ్డి, ఉపసర్పంచ్ ఆనందరెడ్డి, ఆంజనేయులు, వెంకటరమణ, ఎస్.వెంకటరమణ, విశ్వనాథరెడ్డి, మల్‌రెడ్డి, లోకేష్, పుల్లన్న పాల్గొన్నారు.

# పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

డిఎంహెచ్‌ఓ కొండయ్య

రాయచోటి, ఫిబ్రవరి 24, ప్రభాత వార్త :



అన్నమయ్య జిల్లాలో మార్చి 3,4,5 తేదీలలో జరగబోవు పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నమయ్య జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎన్. కొండయ్య తెలిపారు. స్థానిక ఎన్‌జిఓ హోంలో పల్స్ పోలియో రూట్ సూపర్‌వైజర్లకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా ఏర్పడిన తర్వాత మొదటి సారిగా జరుగుతున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ రెండు పోలియో చుక్కలు వేయాలని కోరారు. జిల్లా వ్యాధి నిరోధక టీకాలు అధికారిని డాక్టర్ ఉషశ్రీ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా 162 పల్స్ పోలియో కేంద్రాలు, 46 మొబైల్ కేంద్రాలు 45, టాన్సిట్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, 160 రూట్లుగా విభజించడం జరిగిందని, జిల్లా వ్యాప్తంగా 1.94.000 వేల మంది ఐదు సంవత్సరాల లోపు పిల్లలు పోలియో చుక్కలు వేసేందుకు లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. హైరిస్క్ ప్రాంతాలలో మొబైల్స్ సిబ్బంది పర్యటించి ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయాలని తెలిపారు. కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ నారాయణ మాట్లాడుతూ మొదటి, రెండవ, మూడవ రోజులు నిర్వహించాల్సిన కార్యక్రమాన్ని గురించి, రిపోర్టులను గురించి క్షుణ్ణంగా వివరించారు.కార్యక్రమంలో డిప్యూటి డెమో దేవ శిరోమణి, హెల్త్ ఎడ్యుకేటర్, బాలరామరాజు, హెల్త్ సూపర్‌వైజర్ వెంకటేశ్వర్‌రెడ్డి, నరసింహా, జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుండి పల్స్ పోలియో కార్యక్రమానికి రూటు సూపర్‌వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# రూ.59లక్షలతో మదరసా అభివృద్ధి పనులు పూర్తి

పులివెందుల టౌన్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త ః



రూ.59లక్షలతో మదరసా అభివృద్ధి పనులు పూర్తి చేసుకుని ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిచే ప్రారంభోత్సవానికి సిద్ధమైందని మదరసా అభివృద్ధికి సహకరించిన వైఎస్ కుటుంబ సభ్యులకు ట్రస్టు ప్రెసిడెంట్ అబ్దుల్ మౌలానా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మదరసా దారుల్ ఉలూమ్ తస్వీరుల్ హుదా ట్రస్టు ప్రెసిడెంట్ మౌలానా మాట్లాడుతూ 2008లో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముస్లింలపై అభిమానంతో ఆ కాలంలోనే ఏడు ఎకరాల భూమిని అరబిక్ కాలేజి కోసం నిధులు ఖర్చు చేసి తరువాత కూడా ముఖ్యమంత్రి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి పిల్లల సంక్షేమాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ప్రభుత్వం తరపున రూ.59లోలు నిధులు మంజూరు చేయించి మదరసా అభివృద్ధి పనులు పూర్తి చేయించారన్నారు. ఈనెల 26న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి చేతుల మీదుగా మదరసా ప్రారంభం కానున్నదన్నారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు వైఎస్ మదన్‌మోహన్ రెడ్డి, వేల్పుల వైకాపా నాయకుడు రాము, నూర్‌బాషా కార్పొరేషన్ ఛైర్మన్ ఒ.రసూల్, వైఎస్ఆర్‌సీపీ ముస్లిం నాయకులు నూరుల్లా, మున్సిపల్ వైస్‌ఛైర్మన్ హాఫీజ్, కౌన్సిలర్లు ఖాదర్, సిద్దయ్య, మస్తాన్, ముతవలీలు, ఉలుమాలు, వైఎస్ఆర్‌సీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైభవంగా సాగిన శ్రీవేంకటేశ్వరస్వామి రథోత్సవం

– కోలాహలంగా నృత్య ప్రదర్శనలు



పులివెందుల, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త ః

పులివెందులలో వెలసిన శ్రీపద్మావతి సమేత కల్యాణ వేంకటరమణస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం నిర్వహించిన శ్రీవేంకటేశ్వర స్వామి రథోత్సవం వైభవంగా సాగింది. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేంకటేశ్వర స్వామి ఉత్సవమూర్తులను రథంలో కూర్చోబెట్టి పట్టణ పురవీధులలో ఊరేగించారు. డప్పువాయిద్యాలు, కళాకారుల నృత్యాలు, భక్తుల గోవిందా.. గోవిందా.. నామస్మరణల నడుమ భక్తులు రథాన్ని ముందుకు నడిపించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, మున్సిపల్ కమీషనరు రమణారెడ్డి, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ డైరెక్టరు గంగాధర్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు దాసరి చంద్రమౌలి, ప్రముఖులను ఆలయ కమిటి సభ్యులు సన్మానించారు.

# భూపంపిణీతో పేదలకు శాశ్వత ప్రయోజనం

– ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

గాలివీడు, ఫిబ్రవరి 24(ప్రభాతవార్త):



ఏళ్ల తరబడి నుంచి భూమిసాగు చేసుకుని హక్కులు లేని రైతులకు భూమి లేని నిరుపేదలకు భూపంపిణీతో శాశ్వత ప్రయోజనం కలుగుతుందని వైఎస్ఆర్ సీపీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శనివారం గాలివీడులో జరిగిన ఫ్రీ హోల్డ్ (2003 సంవత్సరానికి ముందు ఇచ్చిన డీకేటీ పట్టాలకు రెగ్యులరైజేషన్) పట్టాల పంపిణీలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని ఫ్రీ హోల్డ్ పట్టాల లబ్దిదారులు 2837 మంది కాగా విస్తీర్ణం 6310 ఎకరాలు తొలి విడత అసైన్‌మెంట్ కమిటీకి సంబంధించి 118 పట్టాదారులకు గాను 141.36 ఎకరాల విస్తీర్ణపు భూములకు, చుక్కల భూములు లబ్దిదారులు 1815 మంది కాగా విస్తీర్ణం 1986 ఎకరాలను ఇనామ్ భూములకు సంబంధించి 604 మంది పట్టాదారులకు 547.15 ఎకరాల విస్తీర్ణాన్ని రైతులకు పట్టాలుగా ఇవ్వడం జరిగిందన్నారు. త్వరలో అసైన్‌మెంట్ కమిటీ రెండవ విడతలో 559 రైతులకు 773 ఎకరాలను పట్టాలుగా ఇవ్వడం జరుగుతుందన్నారు. లబ్దిదారులకు పట్టాలు అందజేసి వాటికి సమగ్రమైన రికార్డులతో అందిస్తున్నారన్నారు. ఇనాం భూములకు సంబంధించి 604 మంది పట్టాదారులకు 547.15 ఎకరాల విస్తీర్ణాన్ని రైతులకు పట్టాలుగా ఇవ్వడం జరుగుతోందన్నారు. గత ప్రభుత్వం పేదలకు భూపంపిణీపై చొరవ చూపలేదన్నారు. 2004-2009 కాలంలో వైఎస్ఆర్ హయాంలో పేదలకు భూపట్టాల పంపిణీ జరిగిందని, తరవుఆత ఒక ఏడాది భూపట్టాల పంపిణీ రిగిందని, తరువాత పంపిణీ జరగలేదన్నారు. ఇప్పుడు జగన్ పాలనలో చారిత్రాత్మకంగా భూపట్టాల పంపిణీ జరుగుతోందన్నారు. పట్టాలు పొందువారు అధికారులకు కానీ, సిబ్బందికి కానీ దళారులు కానీ ఏ ఒక్కరికీ లంచాలు కానీ మామూళ్లు ఇవ్వనవసరం లేదన్నారు. పేదలకు ఇచ్చిన పట్టాలను ఏ ఒక్కరూ అమ్ముకోవద్దని విజ్ఞప్తి చేశారు. ఏదైనా ఇబ్బందులు ఎదురైతే బ్యాంకులలో తనఖా పెట్టుకోవచ్చన్నారు. రైతు భరోసా, ఇన్‌పుట్ సబ్సిడీ తదితర పథకాలు కూడా అందుతాయన్నారు. రోజు రోజుకూ భూముల విలువ పెరుగుతోందని, భూములు ఉన్నాయన్న ధైర్యంతో పేదలు కాలర్ ఎగరేసుకుని బతకాలన్నారు. పట్టాలు పొందేందుకు అధికారులకు కానీ, సిబ్బందికి కానీ, దళారులకు కానీ లంచాలు ఇవ్వొద్దన్నారు. భూపట్టాల పంపిణీలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది కృషి అభినందనీయమన్నారు. నిరుపేదలకు ఇంతలా మేలు చేస్తున్న జగనన్నని ఈసారి కూడా ఓటు వేసి ఆశీర్వదించాలని అభ్యర్థించారు.కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు వేదమూర్తిరెడ్డి, మండల కన్వీనర్ యదుభూషణ్‌రెడ్డి, ఎస్కే ఖాదర్‌మొహిద్దీన్, వైస్ ఎంపీపీ శ్రీనివాసులు, సర్పంచులు, ఎంపీటీసీలు, ఎంపీడీఓ శ్రీనివాసులు, డిప్యూటీ తహసీల్దార్ తిమ్మారెడ్డి, ఆర్ఐ బాలాజీ, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లాలో తొలి గంగజాతరకు సిటిఎం ముస్తాబు

రేపటి నుంచి సిటిఎం జాతర ప్రారంభం : 26 నుండి మార్చి 3వరకు ఎద్దుల పరష

మదనపల్లె, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :

ఉమ్మడి చిత్తూరు జిల్లాలోనే తొలిసారిగా పడమటి ప్రాంతంలోని చిన్నతిప్ప సముద్రం(సిటిఎం)లోని శ్రీ నలవీర గంగాభవాని జాతర ఈనెల 26నుండి ప్రారంభం కానుంది. సిటిఎం నలవీరగంగాభవాని జాతర తరువాతే జిల్లాలోని ప్రసిద్ది చెందిన ప్రముఖ ప్రాంతాల్లో జరుపుకునే గంగజాతరలు ప్రారంభం అవుతాయి. ఈనెల 26న సోమవారం రాత్రి తిరుణాల, అమ్మవారి ఊరేగింపు, 27న పగలు తిరునాల జరుగుతుంది. 28నుంచి మార్చి 3వరకు గొప్ప ఎద్దుల పరుష జాతర సందర్భంగా నిర్వహించనున్నారు. ఈ జాతరను సిటిఎం, కొత్తవారి పల్లె, పోతబోలు పంచాయితీలతో పాటు కురబలకోట మండలంలోని మట్లివారి పల్లె పంచాయితీ వాసులు ఈ జాతరను ప్రతిఏటా ఘనంగా జరుపుకొంటారు. జాతర జరిగే గ్రామాల్లో ఇండ్లకు సున్నాలు, రంగులు వేస్తున్నారు. జాతర ముగిసిన వెంటనే పెద్దఎత్తున ఎద్దులపరుష జరగనుంది. ఈ పరుషలోనే రైతులు కాడెద్దులను కొనుగోలు, అమ్మకాలు చేయనున్నారు.

**జాతర వివరాలు :** సిటిఎం నల్లవీరగంగాభవాని జాతరకు గొప్ప చరిత్ర ఉంది. ప్రతి ఏటా మాఘమాసంలోని పౌర్ణమి తరువాత ఈ జాతరను సిటిఎం పరిసర ప్రాంతాల ప్రజలు ఘనంగా జరుపుకొంటారు. ఈ జాతరను విజయవంతం చేసేందుకు సర్పంచ్ ఆనంద పార్థసారధి, ఎంపిపి వెలుగు రెడ్డమ్మ చంద్రా, సర్పంచ్‌లు బండపల్లె ఈశ్వరమ్మ, బోర్‌వెల్ మహేష్, ఆలయ పూజారి రమేష్‌తో సమావేశమై వైభవంగా జాతరను నిర్వహించి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చేపట్టేందుకు చర్యలు తీసుకొంటున్నారు. జాతరను అత్యంత వైభవంగా నిర్వహించేలా గ్రామంలో చాటింపు వేశారు. బయట ప్రాంతాల్లోని బంధువులు, స్నేహితులు, రాజకీయ నాయకులను జాతరకు ఆహ్వానించారు. జాతరలో ప్రత్యేక ఆకర్షణగా చాందీని బండ్లు దర్శనమివ్వనున్నాయి.

**ఈ జాతర తరువాతనే జిల్లాలో :** సిటిఎంలోని నలవీర గంగాభవాని జాతర ముగిసిన తరువాతే జిల్లాలో అనేక ప్రాంతాల్లో జాతర జరగడం జరుగుతుంది. ముఖ్యంగా కలిచెర్ల, ముదివేడు, కలికిరి, కోసువారిపల్లె, పుంగనూరు, కనమలో గంగమ్మ, లాభాల గంగమ్మ, పలమనేరు, చిత్తూరు, తిరుపతి, కుప్పం జాతరలు జరుగుతాయి. వేసవి కాలంలో జరిగే ఈ గంగజాతరల ప్రారంభం సిటిఎం జాతరతో ఆరంభం కావడం గర్వించదగ్గ విషయంగా స్థానికులు బావిస్తారు. జాతర సందర్భంగా నలవీర గంగాభవాని ఆలయంను విద్యుత్ దీపాలతో అలంకరణ చేశారు. ఈ జాతర ఒక సిటిఎంలోనే కాకుండా చుట్టుపక్కల ఉన్న 18 గ్రామాల్లో ఈ జాతరను ఘనంగా జరుపుకొంటారు. ప్రతిగ్రామం నుండి చాందీని బండ్లు సిటిఎంకు తీసుకొచ్చి ఊరేగింపు చేస్తారు. రాత్రి తిరుణాల, పగలు తిరుణాలకు వేలాది మంది భక్తులు హాజరవుతారు. ముఖ్యంగా సిటిఎం, మిట్టపల్లె, కాశీరావుపేట, పూలోలపల్లి, కొత్తవారిపల్లె గ్రామాల్లో ఈ పండుగను వైభవంగా జరుపుకొంటారు. బయట ప్రాంతాల్లో స్థిరపడిన ప్రతి ఒక్కరూ ఈ జాతరకు హాజరవుతారు. గ్రామాల్లో పండగ సందడి జోరుగా ఉంటుంది. ప్రతి ఇంటి యజమాని జంతు బలి చేసి పదిమందికి వివిధ రకాల వంటలతో వండిపెట్టడం జరుగుతుంది. తొలి జాతర కావడంతో జిల్లాలోనే చెప్పుకునే విధంగా స్థానికులు జరుపుకొంటారు. భారీ ఎత్తున భక్తులు హాజరు కావడంతో పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేయనున్నారు. జాతర కళ గ్రామాల్లో స్పష్టంగా కనుపడుతోంది.



# రాంప్రసాద్‌రెడ్డి విజయానికి కృషి చేస్తా

– సుగవాసి సుబ్రమణ్యం

రాయచోటి టౌన్, ఫిబ్రవరి 24, ప్రభాత వార్త :



రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసా ద్‌రెడ్డి విజయానికి తాము కృషి చేస్తామని రాజంపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి సుగవాసి సుబ్రమణ్యం అన్నారు. శనివారం రాంప్రసాద్‌రెడ్డి తన అనుచరులతో వెళ్లి సుబ్రమణ్యంను మర్యాదపూర్వకంగా కలిశారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు తొలి విడత అభ్యర్థుల జాబితా ప్రకటించడం మొదటి జాబితాలో రాంప్రసాద్‌రెడ్డి టికెట్ ఖరారు చేయడం పట్ల ఆయన అభినందించారు. ప్రస్తుత రాజకీయాలపై ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ రాయచోటి నియోజకవర్గంలో గెలవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, బలమైన అభ్యర్థి రాంప్రసాద్‌రెడ్డి అని చంద్రబాబునాయుడు ఎంపిక చేయడం సంతోషమ న్నారు. జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో అన్నమయ్య జిల్లాలో తెలుగుదేశం పార్టీ ఎగరవేయాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీకి ప్రజల నుంచి పూర్తి మద్దతు ఉందని, అందరి సహాయ సహకారాలతో గెలిచేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు.

వార్త విలేకరులు కావలెను
వార్త దినపత్రిక నందు పనిచేయుటకు క్రింద తెలిపిన మండలాల వారిగా అనుభవజ్ఞులైన విలేకరులు కావలెను.
కడప జిల్లా
కడప కలెక్టరేట్, వల్లూరు, అట్లూరు.
అన్నమయ్య జిల్లా
పుల్లంపేట, సుండుపల్లి, వాయల్పాడు, పెనగలూరు.
సంప్రదించవలసిన చిరునామా:
వార్తా ప్రాంతీయ కార్యాలయం, రాజీవ్‌పార్కు దగ్గర, హౌసింగ్‌బోర్డు కాలని, కడప. సెల్: 9848787289, 8919566086.
ఇంటర్వ్యూ తేది: 26-02-2024 (సోమవారం)